


# పరిశుద్ధులకు ఒక్కసారే

# అప్పగింపబడిన బోధ - 2



ASSEMBLIES OF THE LIVING ELOHIM-India International
AOTLE
D.No. 2-20/A,
Vuyyuri Vari Meraka (K.V. Podu)
Sakhinetipalli Mandal
East Godavari Dist
Pin: 533 252
Regd No. 262/29th July 2013


బ్రదర్. ఐజక్ ఇ. కుసుమ
అసెంబ్లీస్ ఆఫ్ ది లివింగ్ ఎలోహీం
మలికిపురం - 533 253, తూ॥గో॥జిల్లా

# మన రక్షకుడు ఎవరు? ఆయన పేరేమిటి?

గాబ్రియేల్ అను యావె దూత కన్య మరియకు ప్రత్యక్షమై చెప్పిన పేరు **యషువ**

లూకా 1:31

యావె దూత స్వప్నమందు యోసేపుకు ప్రత్యక్షమై చెప్పిన పేరు **యషువ**

మత్తయి 1:21

యావె దూత గొర్రెల కాపరులకు కనిపించి చెప్పిన పేరు **యావె మెస్సీయ**

లూకా 2:11

యావె దూత చేత పెట్టబడిన పేరు **యషువ**

లూకా 2:21

కన్యమరియ భర్తఅయిన యోసేపు పెట్టిన పేరు **యషువ**

మత్తయి 1:25

యెనిమిదవ దినమున యాజకుడు పెట్టిన పేరు **యషువ**

లూకా 2:21

**యషువ** స్వయంగా తన నోటితో చెప్పకున్న తన పేరు **యషువ**

అ॥కార్య 9:5

**యషువ** తన పేరు **యషువ** అని చెప్పినట్లు సౌలు చెప్పట

అ॥కార్య 22:8, 26:15

పరిశుద్ధాత్మ రక్షకుడగు **యషువ** అని వ్రాయించుట

అ॥కార్య 13:23

**యషువ మెస్సీయ** నామములోనే రక్షణ అని కేఫా (పేతురు) చెప్పట

అ॥కార్య 2:38, 4:12

మొదటి శతాబ్దపు బోధ ఇలాగుంటే, ఇది వదిలేసి తర్జుమా రూపంలో అబద్ధబోదకులు పెట్టిన తప్పుడు పేర్లు ఈసోన్ క్రిస్తోస్ (గ్రీకు), జీసస్ క్రైస్ట్ (ఇంగ్లీషు), యేసుక్రీస్తు (తెలుగు) ఈసామసీ (హిందీ) పేరులకు విలువనిచ్చే మీరా పరమతండ్రి బిడ్డలు? ఇప్పడైనా మీ కళ్ళు తెరుచుకుని సత్యాన్ని గ్రహించి పరలోక సంబంధులుగా బ్రతకండి. సత్యమైన వాక్యాన్నిచెప్పేవారిని విమర్శించకండి, ఎదిరించి శాపగ్రస్తులు కాకండి.

మరి ఎవని వలనను రక్షణ కలుగదు. ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏనామమున రక్షణ పొందలేము అనెను. అ॥కార్య 4:12

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | క్రైస్తవులైన మీరు నిజంగా రక్షింపబడ్డారా? | 2-4 |
| 2. | గురువును పోలిన శిష్యులు | 5-6 |
| 3. | చెడు ప్రచారములు చూసి మోసపోకండి | 7-8 |
| 4. | ఆది అపోస్తలులు ఉపయోగించిన నామము | 9 |
| 5. | తెలుగు బైబిల్లో తప్పుడు తర్జుమాలు చూసి మోసపోకండి | 10-11 |
| 6. | ఆది అపోస్తలుల బోధకు నకిలి అపోస్తలుల బోధకు ఉన్న వ్యత్యాసములను పరిశీలించండి | 12-15 |
| 7. | క్రొత్త నిబంధనలో విశ్రాంతి దినములు | 16-17 |
| 8. | ఆది అపోస్తలులు ఇచ్చిన బాప్తీస్మములు | 18-21 |
| 9. | మానవ పద్ధతులు, డినామినేషన్ రూల్స్, రెగ్యులేషన్స్ ప్రకారం నడుచువారు పరలోక రాజ్యమునకు వారసులు కారు | 22-23 |
| 10. | క్రైస్తవులైన మీరు పాత నిబంధన పాటించుట లేదా? | 24-27 |
| 11. | సువార్తకు అడ్డుబండలు విశ్వాసులు, సువార్తికులే | 28-29 |
| 12. | విశ్వాసీ! నీవు ఏ కట్టులో ఉన్నావు? | 30-31 |
| 13. | ఆమేన్ అంటే అమ్మోను దేవతా? | 32-33 |
| 14. | అబద్ధ బోధకుల సున్నతి | 34-39 |
| 15. | ఇశ్రాయేలు దేశంలో (మొదటి శతాబ్దంలో) క్రైస్తవులెక్కడ? | 40 |

# క్రైస్తవులైన మీరు నిజంగా రక్షింపబడ్డారా?

**ప్రియ సహోదరుడా! సహోదరీ!**

క్రైస్తవుడు / క్రైస్తవులు అనే మాటలు ఒరిజినల్ ప్రతులలో లేవు. మెస్సీయ శిష్యులైన ఆది అపోస్తలులు ఎవరూ ఈ మాటలను ఉపయోగించలేదు. అసలు మన రక్షకుడు ఎవరు? ఆయన ఎక్కడ పుట్టాడు? ఆయన పేరేమిటి? అనునవి రక్షణకు చాలా ప్రాముఖ్యమైనవి. ఎందుకంటే : అ॥కార్య 4:12 మరి ఎవని వలనను రక్షణ కలుగదు; **ఈ నామముననే మనము రక్షణ పొందవలెను** గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను.

**ఏమిటి ఆ రక్షణ నామము? అనునది ఒరిజినల్ ప్రతులలో నుండి పరిశీలించాలి. పరిశీలించుదామా!**

| | | |
|---|---|---|
| 1. | లూకా 1:31 | ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుకని ఆయనకు **యషువ** అను పేరు పెట్టుదువు |
| 2. | మత్తయి 1:21 | ఆమె యొక కుమారుని కనును; తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును. గనుక ఆయనకు **యషువ** అను పేరు పెట్టుదువనెను. |
| 3. | లూకా 2:21 | దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు; ఈయన **యావె మెస్సీయ.** (Hebraic Roots Version) |
| 4. | మత్తయి 1:25 | అతడు ఆ కుమారునికి **యషువ** అను పేరు పెట్టెను. |
| 5. | లూకా 2:21 | గర్భమందాయన పడకమునుపు యావె దూత చేత పెట్టబడిన **యషువ** అను పేరు ఆయనకు పెట్టిరి. |
| 6. | అ॥కార్య 9:5 | నేను నీవు హింసించుచున్న **యషువను**; |
| 7. | అ॥కార్య 22:8 | నేను నీవు హింసించుచున్న నజరేయుడనగు **యషువను** అని నాతో చెప్పెను. |
| 8. | అ॥కార్య 26:16 | నేను – నీవు హింసించుచున్న **యషువను**; |
| 9. | అ॥కార్య 13:23 | ఇశ్రాయేలీయుల కొరకు రక్షకుడగు **యషువను** పుట్టించెను. |
| 10. | అ॥కార్య 2:38 | మీరు మారుమనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము ప్రతివారు యషువ మెస్సీయ నామమున బాప్తీస్మము పొందుడి. |

మొదటి శతాబ్దపు మెస్సీయ శిష్యుల బోధలలో ఆయన పేరు యషువ మెస్సీయ అని స్పష్టంగా తెలుస్తుంది. ఆయనే మన రక్షకుడు, విమోచకుడు. ఆయన నామములోనే మనకు రక్షణ అని అ॥కార్య 4:12, ఆయన నామములోనే బాప్తీస్మము అని అ॥కార్య 2:38, అపోస్తలుల వ్రాతల ద్వారా తెలుస్తుంది.

**ఆది అపోస్తలులందరూ యషువ మెస్సీయ నామమునే హెచ్చించారు.**

1. యషువ మెస్సీయ యూదుల రాజని ................................ (మత్తయి 2:2)
2. రక్షణ యూదులలో నుండే వస్తుందని............................(యోహాను 4:22)
3. రక్షకుడు యూదులలోనే పుడతాడని...................................(రోమా 9:5)
4. ఆయనే ఇశ్రాయేలీయులను – అన్యులను ఏకము చేయువాడని(ఎఫెస్సీ 2:11–16)
5. ఆయన యొక్క రక్తములోనే సర్వ లోక పాపములు పోవునని. (1యోహాను 1:7)
6. ఆయన అందరికి యావె అని.................................... (అ॥కార్య 10:36)
7. ఆయనే సమాజము కట్టువాడనీ ..................................(మత్తయి 16:18)
8. ఆయనే ఆ సమాజమునకు పునాది రాయి అని .................. (1కొరింథీ 3:11)
9. ఆయనే శిరస్సు అని, స్వరక్తమిచ్చి సంపాదించాడని (ఎఫెస్సీ 5:23, అ॥కార్య 20:28)
10. సర్వమూ యషువ మెస్సీయ అని అపోస్తలులు బోధించారు .......(కొలస్సీ 1:17)

**అందుకే, ఆది అపోస్తలులందరూ!**

1. యషువ మెస్సీయ నామములోనే బాప్తీస్మములు ఇచ్చారు
   ....................................... అ॥కార్య 2:38, 8:16, 10:47, 48, 19:5
2. యషువ మెస్సీయ నామములోనే స్వస్థతలు చేసారు ......... అ॥కార్య 3:6, 4:10
3. యషువ మెస్సీయ నామములనే రక్షణ అని ప్రకటించారు ......... అ॥కార్య 4:12
4. యషువ మెస్సీయ నామము ద్వారా రోగులను స్వస్థపరిచారు, మహాత్కార్యములను చేసారు. బహుధైర్యముగా వాక్యం బోధించారు...................... అ॥కార్య 4:30
5. యషువ మెస్సీయ నామము కొరకు అవమానములు పొందారు .. అ॥కార్య 5:41
6. యషువ మెస్సీయ నామము గూర్చి సువార్త చేసారు అ॥కార్య 8:12, 36, 11:20
7. యషువ మెస్సీయ నామమును ఉచ్చరించి దయ్యములను వెళ్ళగొట్టారు
   ............................................................... అ॥కార్య 16:18
8. యషువయే మెస్సీయ అని యూదులకు బోధించారు.. అ॥కార్య 17:3, 18:5,28
9. యషువ మెస్సీయ లోక పాపమును తీసివేయు గొఱ్ఱెపిల్లని, ఆయనే రక్షకుడని, పరలోకమునకు ఆయనే ఏకైక మార్గమని బోధించారు...... యోహాను 1:29, మత్తయి 1:21
10. యషువ మెస్సీయ అడుగుజాడలే, అపోస్తలుల మాదిరే నిజమైన పరలోక రాజ్యమునకు మార్గమని పరిశుద్ధ గ్రంథం బోధిస్తుంది ............................................
    ................................ 1 పేతురు 2:21, 1 కొరింథి 11:1,రోమా 16:17

వేయబడిన పునాది తప్ప వేరొక పునాది ఎవ్వడునూ వేయరాదని (1 కొరింథీ 3:11) హెచ్చరింపబడినాము. అటులనే అపోస్తలులు బోధించిన సువార్త గాక మరొక సువార్త ఆకాశమునుండి దూత దిగి వచ్చినా, లేక ఎవరు బోధించినా వినకూడదని కూడా హెచ్చరింప బడినాము (గలతీ 1:7-9, రోమా 16:17)

బాప్తీస్మమిచ్చు యోహాను, లోక రక్షకుడైన యషువ మెస్సీయ, అపోస్తలుల అనంతరము వచ్చిన అబద్ధ బోధకులు క్రూరమైన తోడేళ్ళు (మత్తయి 7:15,16, అ॥కార్య 20:29,30) బైబిలు తర్జుమా రూపంలో **యషువ మెస్సీయ** అను ఆయన నామమును, అనగా ఆయన రక్షణ నామమును, ఈసోస్ క్రిస్టోస్‌గా గ్రీకులోను, జీసస్ క్రైస్ట్‌గా ఇంగ్లీషులోను, యేసుక్రీస్తుగా తెలుగులోను, ఈసామసీగా హిందీలోను మార్పుచేసి భాష భాషకు ఆయన పేరును మార్పుచేస్తూ **"రక్షణ నామమును"** పూర్తిగా మరుగుచేసి సంఘమును భ్రష్టత్వము లోనికి త్రోసివేసారు.

మొదటి శతాబ్దములోనే ఆయన నామమును బోధింపవద్దని, అపోస్తులులను నానాబాధలకు గురి చేసారు. ఈ వాక్యములు చదవండి. మీకే తెలుస్తుంది. అ॥కార్య 4:17,18, 5:28,40, 9:14,21 నేడు అదే ఆత్మ క్రైస్తవ బోధకులందరిలోనూ పనిచేస్తూ **"యషువ మెస్సీయ"** నామం అనేసరికి విషపు నురగలు కక్కుచున్నారు. క్రైస్తవ బోధకులంటే ఎవరో మీకు తెలుసా? పరలోకమునకు తీసుకువెళ్ళే పరిశుద్ధుల్లా కనిపిస్తూ, అగ్నిగుండానికి నడిపిస్తున్న సాతాను ఏజెంట్లు (2 కొరింథీ 11:13-15).

**అయితే యషువ మెస్సీయ నామమును అంగీకరించకుండా, ఆయన నామములో బాప్తీస్మము పొందకుండా, ఆయన నామములో ప్రార్థన చేయకుండా, ఆయన నామమును మన నొసళ్ళమీద లిఖింపజేసుకొనకుండా (ప్రకటన 14:1) పరలోకం వెళ్ళడం అనునది జరగని పని.** క్రైస్తవ డినామినేషన్లు, మిషన్లు, సంస్థలు వాటిద్వారా గాని క్రైస్తవ బోధకులయిన రెవరెండ్లు, పాస్టర్లు, అపోస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, జయశాలులు, బిషప్‌లు మొదలగు వారి ద్వారా గాని పరలోకం మనము చేరలేము గాని, సత్యమైన వాక్యము ద్వారా మాత్రమే అది సాధ్యం గనుక నేడైననూ మీరు **"సత్యమైన ఆయన నామమును"** తెలుసుకొని రక్షణను పొందవలెనని కోరుచున్నాము.

**అప్పుడు యావె నామమును బట్టి ప్రార్థన చేయువారందరును రక్షణ పొందుదురు. అ॥కార్య 2:21**

**సర్వాధికారియైన యషువనందు విశ్వాసముంచుము. అప్పుడు నీవును నీ యింటివారును రక్షణ పొందుదురు. అ॥కార్య 16:31**

# గురువును పోలిన శిష్యులు

**శిష్యుడు తన బోధకునివలెను. దాసుడు తన యజమానివలెను ఉండిన చాలును. మత్తయి 10:24**

**కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనును శిష్యులనుగా చేయుడి మత్తయి. 28:19**

అపోస్తలులంతా సువార్త ప్రకటించి శిష్యులనే తయారు చేసారు. శిష్యుడనగా అవసరమైన తన ప్రాణాన్ని సహితం తన గురువు కోసం పెట్టగలిగినవాడే లూకా 14:26–33: శిష్యుడగుట ఎలా? ఆయన వాక్యమందు నిలుచుటయే, సత్యమును గ్రహించుటయే. యోహాను 8:21: శిష్యులని తెలియబడుట ఎలా? ఒకని యెడల వేరొకడు ప్రేమగలిగి జీవించుటయే యోహాను 13:35; బహుగా ఫలించుట వలన శిష్యులగుదురని యోహాను 15:8 తెలియపరుస్తుంది.

శిష్యుడగుట అనగా సర్వం వదిలేసి, బాధలు, బాధ్యతలు విస్మరించి వాక్యానికి సరిపోని తప్పుడు సిద్ధాంతాలతో ఒక మిషనులో దూరి బ్రతకడం కాదు. పెళ్లిచేసుకోనివారు గొప్ప శిష్యులని, పెండ్లి చేసుకున్నవారు శిష్యులు కాదని అసలేకాదు. అ॥కార్య 21:8,9:1 కొరింధి 9:5, లేవీ 21:7–15. స్త్రీ సాంగత్యం వలన అపవిత్రులు కానివారంటే (ప్రకటన 14:4) ఇది శారీరక వివాహం గూర్చి గాని లేక వ్యభిచార, జారత్వం గూర్చి గాని చెప్పబడిన మాట కాదు. అపవిత్ర సంఘ సిద్ధాంతాల వలన అపవిత్రులు కాని వారని; ప్రసంగి 7:26, గ్రీకులో ఈమాట విడవబడిన సంఘాలకు సాదృశ్యంగా వుంది. మహావేశ్య సిద్ధాంతాలైన త్రిత్వము, ఆదివారపు ఆరాధన, క్రిస్టమస్, లెంట్, వివాహం నిషేధించు సిద్ధాంతం, వాక్య వెలుగును గ్రహించిన పరిశుద్ధాత్మ అనే భ్రమపరచు ఆత్మ పొందడం. వాచ్‌నైట్ సర్వీసులు చెయ్యడం, స్త్రీలు పురుష వేషం, పురుషులు స్త్రీ వేషం ధరించడం, కొన్నింటికి శారీరక అర్థం తీయడం, మరికొన్నిటికి ఆత్మీయ అర్థం తీయడం, యూనిఫారమ్స్ ధరించడం, కమిటీ ద్వారా నడిపించ బడటం, మూర్ఖత్వం, మూఢత్వమే గొప్ప ఆత్మీయత అనుకోవడం, వేరొకరిని వారి సంఘాలలో మాట్లాడనివ్వకపోవడం, మొ॥గు భ్రష్ట ఆలోచనలు కలిగి జీవించేవారు శిష్యులు కారు. మూర్ఖులు. మొట్టమొదట అంతి యొకయలో శిష్యులు మెస్సీయన్స్ అనబడిరి అ॥కా॥ 11:26 (క్రీస్తు అనే పదం తప్పు గనుక క్రైస్తవులు అనరాదు) వారు ఆ పట్టణములో సువార్త ప్రకటించి అనేకులను శిష్యులనుగా చేసిన తరువాత..... శిష్యుల మనస్సులను ధృఢపరిచి అ॥కార్య 14:21,22,28; హెచ్చరించినట్లుంది. అపోస్తలులంతా శిష్యులనే తయారు చేసారు. అపోస్తలుల కార్యములలో దీనిని మనం చూడగలం అననీయ అను ఒక శిష్యుడు అ॥కా॥ 9:10; దమస్కులో ఉన్న శిష్యులు 9:19, యెరూషలేం లోని శిష్యులు 9:26, పౌలు గారి శిష్యులు9:25; 14:20; తబితా అను శిష్యురాలు 9:36; తిమోతి అను శిష్యుడు 16:1; శిష్యుల సంఖ్య విస్తరించుట 6:1; అకయలోని శిష్యులు 18:27; ఎఫెస్సులోని శిష్యులు 19:1; కైసరునుండి వచ్చిన శిష్యులు 21:1, అందరూ శిష్యులే కనబడుచున్నారు.

శిష్యులు అనగా నామకార్థులు కారు. గురువును నిజముగా వెంబడించువారు, గురువు అడుగుజాడలను గుర్తెరుగువారు, గురువు వలె మారువారు, గురువు చేయు పనులు చేయువారు. యోహాను 14:12 లో మెస్సీయ చెప్పిన మాట చూద్దామా? ఇదే వాక్యాన్ని పోలి జీవించిన ఏలీయాను వెంబడించిన ఎలీషాను, మెస్సీయను వెంబడించిన పౌలును చూద్దాము.

ఏలీయాకు ఎంతోమంది శిష్యులు ఉండవచ్చును. కాని ఏలీషా ఏలియాని వెంబడించుటలో వెనుదిరగని శిష్యుడు. అందుకే ఏలీషా ఏలియా చేసిన పనులన్నీ చేసాడు. ఎందుకంటే ఏలీషాలోవున్న ఆత్మ ఏలియాలోనిదే.

1. ఏలియా – ఏలీషాలు ప్రయాణించుచూ యోర్ధానుకు రాగా ఏలియా తన దుప్పటితో ఏటిని పాయలు చేసాడు. శిష్యుడైన ఏలీషా తిరుగురాకలో అదే పని చేసాడు. 2 రాజులు 2:8 పోల్చి చదువుము 2:14.

2. ఏలియా విస్తారమైన వర్షం వచ్చుచున్నదని చెపుతూ ఏడుమారులు పోయి తన పనివారిని చూడమన్నాడు. ఏడవ మారు చూడగా చెయ్యి అంత మేఘం కనిపించింది. వర్షం వచ్చింది అటులనే ఏలీషా నయమాననే కుష్టురోగిని ఏడుసార్లు యోర్ధానులో స్నానం చెయ్యమన్నాడు. ఏడవమారు తన దేహం పసిపిల్లవాని దేహం వలె అయ్యింది. 1 రాజులు 18:43–44 పోల్చి చదువుము 2 రాజులు 5:10–14

3. ఏలియా సారెపతు విధవరాలు కుమారుడు మరణించగా మరళా బ్రతుకునట్లు చేసినరీతినే ఎలీషా ఘనేమీయరాలి కుమారుని విషయంలో చేసాడు. 1 రాజులు 17:18–24 పోల్చి చదువుము రాజులు 4:20–17.

4. ఏలియా–ఎలీషాను విడిచిపోయే సందర్భంలో ఏలీషా ఏలియాను చూసి “నా తండ్రీ! ఇశ్రాయేలు వారికి రథమును రౌతులును నీవే” అని కేకలు వేసెను. ఎలీషా చనిపోవుచున్న సమయంలో ఇశ్రాయేలు రాజైన యోహోషువ అదే విధంగా ఎలీషాని సంబోధిస్తు ఏడ్చాడు. 2 రాజుల 2:12 పోల్చి చదువుము 2 రాజులు 13:14

5. ఏలియాకు కోపం ఎక్కువ. ఒకసారి కొంతమందిని ఆయన శపించెను. అదేవిధంగా ఏలీషాకు కూడా కోపం ఎక్కువే. తన కూడా శపించి బాలురను ఎలుగుబంట్ల పాలు చేసెను.

శిష్యుడైన ఏలీషా తన గురువైన ఏలీయా సారూప్యానికి వచ్చాడు. అటులనే అపొస్తులులంతా యషువ మెస్సీయను పోలి జీవించి ఆయన చేసిన కార్యములే చేసి ఆయనవలె హత్తుకుపోయారు. ఎలోహీం లోకమునకు వెలుగైనట్లుగా బాప్తిస్మమిచ్చిన యోహాను ప్రజలమధ్య మండుచున్న దీపమైయున్నాడు. (యోహాను 5:35) అపోస్తలుడైన పౌలును గలతీయులు యావె దూతవలెను, మెస్సీయ యషువ వలెను అంగీకరించిరి (గలతీ 4:14) మరి మనం ఎవరిని వెంబడిస్తున్నాం? ఎవరిలా తయారు అవ్వుచున్నాం? మనలో ఉన్న బీజం ఎవరిది? మనం నిజంగా గోధుమ గింజలే అయితే గోధుమ గింజ అయిన మెస్సీయను పోలి (యోహాను 12:24) జీవించుదాం.

# చెడు ప్రచారములు చూసి మోసపోకండి

**ప్రియ సహోదరుడా! సహోదరీ! షలోమ్**

సాతాను, వాడి అనుచరులు మన మూలపితరుడైన ఆదాము దగ్గర నుండి అనేక మంది భక్తులను బాధలకు, హింసలకు, అవమానములకు గురిచేస్తూనే వచ్చాడు. వస్తున్నాడు. వాడి పని అదే.

- **మన మూల పితరుడైన ఆదాముకు ఇబ్బంది కలుగజేయడాన్కి తన భార్యయైన హవ్వను మోసగించాడు. ఆది 3:1-21,1 తిమోతి 2:13,14**
- **నీతిమంతుడైన యోసేపును అల్లరి చేయడాన్కి పోతీఫర్ భార్యను ప్రేరేపించాడు. ఆది 39:2-23**
- **రాజైన దావీదును ఎగతాళి చేయడాన్కి తన భార్యయైన మీకాలును ప్రేరేపించాడు 2సమూ 6:20-22**
- **ఎంతో మంచి భక్తుడైన యోబును నిందించడాన్కి తన భార్యను రెచ్చగొట్టాడు యోబు 2:9**
- **బలాఢ్యుడైన సంసోనును దెబ్బ తియ్యడాన్కి దెలీలాను ఎరగా వేసాడు న్యాయాధి 16:1-31**
- **రాజైన ఆహాబును నాశనం చేయడాన్కి తన భార్యయైన యెజెబేలును ప్రేరేపించాడు 1రాజులు 21:25**
- **అపోస్తలులైనన సౌలుకు బర్నాబాకు హింస కలుగజేయుటకు భక్తి మర్యాదలు గల స్త్రీలను సాతాను ఉపయోగించాడు అ॥కార్య 13:50**
- స్త్రీలు ఎక్కువ బలహీనమైన ఘటములని (1పేతురు 3:7) సాతాను ఎరిగి వారి ద్వారానే వాడి పని పూర్తి చేసుకుంటూ వెళ్ళిపోతున్నాడు. వాడు ఆది నుండి స్త్రీని ఆయుధంగా వాడుతున్నాడు. స్త్రీల ద్వారా వల/ఉరి అమర్చటం సాతాను యొక్క నైజం. గనుకనే సాతాను సంబంధులు స్త్రీల మీదే కథలు నడిపిస్తూ ఉంటారు. ఉదా : వ్యభిచార ప్రచారం ఉందనుకోండి. అది ప్రాకినంత వేగవంతంగా సువార్త ప్రచారం ప్రాకదు. ఎందుకంటే మూతి మీద మీసం రాని కుర్రకొంక దగ్గర నుండి ఒక గంటలో గోతికిపోయే ముసలాడి వరకూ ఇది చాలా ఇంట్రస్ట్ అయిన సబ్జెక్టు. ఇది ఎంత ఇష్టమైన ప్రచారమో మీకు చెప్పనక్కర్లేదు. భక్తిహీనులేంటి, భక్తి పరులేంటి, పిల్లలేంటి, పెద్దవాళ్ళేంటి, ఒక్కరేంటి అందరూ సూపర్‌గా ఈ చెడు ప్రచారంలో ములిగిపోయి తేలుతూ ఉంటారు. అంత చక్కగా సాతాను వీళ్ళందరినీ వాడుకుంటాడు. వీళ్ళంతా వాడికి బానిసలే.

- యషువ మెస్సీయ సమాజములను నాశనం చేయడాన్కి ఆ సమాజములలో నుండే కొద్ది వాక్యం తెలిసినవారిని, తప్పుడు పెద్దలను క్రూరమైన తోడేళ్ళుగా సాతాను వాడుకుంటాడు అ॥కార్య 20:19,20, 2పేతురు 2:1-2
- విశ్వాసులను చెరపడాన్కి అనేకులకు కలవరపరచడాన్కి నిజమైన సమాజంలో నుండే బయటకు పోయి, తప్పుడు బోధలు చేస్తూ తిరుగుతూ ఉంటారు. అ॥కార్య 15:24, గలతీ 1:6-9, 5:7-15
- భక్తిగా వుండేవాళ్ళ మీద నిందలు మోపి చెడువార్తలు పుట్టించడాన్కి కొంతమంది దుష్టులను సాతాను చక్కగా వాడుకుంటాడు. నెహెమ్యా 6:10-14,19, మత్తయి 7:1-16-9, 5:7-15
- మనలను దూషించడాన్కి మనపై మిట్టి పడడాన్కి శత్రువులను పగవారిని కాకుండా స్నేహితులను పరిచయస్తులను ఒకే సమాజములో కలిసి పరమతండ్రిని ఆరాధించిన వారినే సాతాను ఎన్నుకుంటాడు. కీర్తన 55:12-14.
- మనకు కీడు చేయడాన్కి మనతోటి జతపనివాడ్నే మనకు విరోధంగా సాతాను ఎన్నుకుంటాడు. 2తిమోతి 4:14-16
- మనతో కలిసి భోజనము చేసినవారే మన ద్వారా మేలు పొందినవారు వాళ్ళ మడం ఎత్తి మనల్ని తన్నడాన్కి చూస్తారు, తన్నుతారు. యోహాను 13:18, 1సమూ 25:7-12
- సహోదరులనబడిన వారే సహోదరుల కొంపలు ముంచుతుంటారు. యిర్మియా 9:4-6, గలతీ 2:4.
- ఇంకా చెప్పాలంటే మన ఇంటివారే మనకు శత్రువులుగా పనిచేస్తారు. మత్తయి 10:36

# ఆది అపోస్తలులు ఉపయోగించిన నామము

1 తవెలా (బాప్తిస్మం) యషువ మెస్సీయ నామములో ఇచ్చారు ...... అ॥కార్య 2:38, 8:16, 10:47, 48, 19:5

2 స్వస్థత యషువ మెస్సీయ నామములో చేసారు .......................... అ॥కార్య 3:6, 4:10

3 రక్షణ యషువ మెస్సీయ నామములోనే అని ప్రకటించారు ................... అ॥కార్య 4:12

4 రోగులను స్వస్థపరచుటకు మహాత్కార్యములు చేయుటకు బహు ధైర్యముగా ...............
వాక్యము బోధించుటకు ఈ నామమునే వారు ఉపయోగించారు ............. అ॥కార్య 4:30

5 యషువ మెస్సీయ నామముకొరకు అవమానము పొందారు .................. అ॥కార్య 5:41

6 యషువ మెస్సీయ నామము గూర్చి సువార్త చేసారు............... అ॥కార్య 8:12,36, 11:20

7 యషువ మెస్సీయ నామము ఉచ్చరించి దయ్యములను వెళ్లగొట్టిరి ........... అ॥కార్య 16:18

8 యషువ యే మెస్సీయ అని యూదులకు బోధించిరి ................ అ॥కార్య 17:3, 18:5,28

**యషువ మెస్సీయ నామమునకు వ్యతిరేకులు ఆ కాలములోనే ఉన్నారు. అదే ఆత్మ ఇప్పుడు క్రైస్తవ బోధకుల్లో పని చేస్తున్నది. చదవండి ఈ వాక్యాలు**

1. **అ॥కార్య 4:17,18:** అయినను ఇది ప్రజలలో ఇంక వ్యాపింపకుండుటకై ఇకమీదుట ఈ నామముబట్టి యే మనుష్యులతోనైనను మాటలాడకూడదని మనము వారిని బెదురు పెట్టవలెనని చెప్పుకొనిరి. అప్పుడు వారిని పిలిపించి మీరు యషువ మెస్సీయ నామము బట్టి యెంతమాత్రము మాటలాడకూడదు. బోధింపనుకూడదని వారికాజ్ఞాపించిరి.

2. **అ॥కార్య 5:28:** ప్రధానయాజకుడు వారిని చూచి మీరు ఈ నామమునుబట్టి బోధింప కూడదని మేము మీకు ఖండితముగా ఆజ్ఞాపింపలేదా? ఇదిగో మీరు యరూషలేమును మీ బోధతో నింపి, యీ మనుష్యుని హత్య మామీదికి తేవలెనని ఉద్దేశించుచున్నారని చెప్పెను.

3. **అ॥కార్య 5:40:** వారతని మాటకు సమ్మతించి, అపోస్తలులను పిలిపించి కొట్టించి యషువ నామమునుబట్టి బోధింపకూడదని ఆజ్ఞాపించి వారిని విడుదల చేసిరి.

4. **అ॥కార్య 9:14:** ఇక్కడను నీ నామమునుబట్టి ప్రార్ధనచేయు వారినందరిని బంధించు టకు అతడు ప్రధానయాజకుల వలన అధికారము పొందియున్నాడని ఉత్తరమిచ్చెను.

5. **అ॥కార్య 9:21:** వినినవారందరు విభ్రాంతినొందు, యరూషలేములో ఈ నామము నుబట్టి ప్రార్ధన చేయువారిని నాశనము చేసినవాడితడే కాడా? వారిని బంధించి ప్రధాన యాజకులయొద్దకు కొనిపోవుటకు ఇక్కడికి కూడ వచ్చి యున్నాడని చెప్పుకొనిరి.

# తెలుగు బైబిల్లో తప్పుడు తర్జుమాలు చూసి మోసపోకండి

తెలుగు బైబిల్లో తప్పుడు తర్జుమాలు చాలానే ఉన్నాయి. ఉదాహరణకు ఒక పెద్ద తప్పుడు తర్జుమా చూపిస్తున్నాము చూడండి:

**నిర్గమ 6:3: నేను సర్వశక్తిగల దేవుడను పేరున అబ్రాహాము ఇస్సాకు యాకోబులకు ప్రత్యక్ష మైతిని కాని, యెహోవ అను నా నామమున నేను వారికి తెలియబడలేదు.**

(ఈ వాక్యమును తప్పుడుగా తర్జుమా చేసారు. గనుకనే ఈ తప్పుడు తర్జుమాలను పట్టుకుని క్రైస్తవ బోధకులు ప్రజలను మోసం చేయగలుగుతున్నారు.) ఇప్పుడు మేము చూపించే ఈ ఇంగ్లీష్ బైబిళ్లలో ఈ వాక్యం చూడండి. ఇప్పుడు చెప్పండి. **తెలియబడలేదా?** అని ప్రశ్నార్థకంతో ఇంగ్లీష్‌లో ఉంటే, అదే వాక్యం తెలుగులో **తెలియబడలేదు.** అని ఫుల్‌స్టాప్‌తో ఉంది. దెబ్బతో దీని అర్థం మారిపోలేదా? దీనిని పట్టుకునే కదా! అబద్ధ బోధకులైన క్రైస్తవ బోధకులు; ఆదాము దగ్గరనుండి మోషే వరకు ఎవరికీ యోలోహీం పేరు యావె అని తెలియదు అని బల్ల గుద్ది మరీ చెపుతున్నారు? ఇలాంటి తప్పులు తెలుగు బైబిల్లో చాలానే ఉన్నాయి.

**Exodus 6:3 in different versions.**

1 **Exodus 6:3** I appeared therefore unto Abraham, unto Isaac and unto Jacob as *El-Almighty, although by my name YAHVAH was I not made known to them?

............. *Restoration of Original Sacred Name BIBLE*

2 **Exodus 6:3** And I appeared unto Abraham, unto Isaac, and unto Jacob, by the name of EI Shaddai, but by my name Yahweh was I not known to them?

............................. *The Word of Yahweh*

3 **Exodus 6:3** I appeared to Abraham, to Isaac and to Yaaqob as YI Shaddai; Almighty Srength, but by MYNAME YAHWEH, was I not known to them?

............ *THE BOOK OF YAHWEH The Holy Scriptures*

4 **Exodus 6:3** "And I appeared to Abraham, to Yitshaq, and t Yaaqob, as EI Shaddai. And by My Name Yahweh, was I not known to them?

.............................. *THE SCRIPTURES*

5. **Exodus 6:3** and I appeared unto Avraham, unto Yitzchak, and unto Ya'akov, in El Shaddai, and by My name YHWH was I not known to them?

.................. *The Hebraic-Roots Version Scriptures*

6. **Exodus 6:3** And I appeared unto Abraham, unto Isaac, and unto Jacob, by the name of El-Shaddai, but by my name Yahweh was I not known to them?

................ *The Restored Name King James Version*

7. **Exodus 6:3** And I appeared unto Avraham, unto Yitzchak, and unto Yaakov, in El-Shaddai, but by My name Yahweh was I not known to them?

................ *Restoration Scriptures True Name Edition*

8. **Exodus 6:3** And I appeared to Abraham, to Yitshaq, and to Ya'aqob, as El Shaddai. And by My Name YAHWEH, was I not known to them?

................................ *Halleluyah Scriptures*

# ఆది అపోస్తులుల బోధకు నకిలి అపోస్తులుల బోధకు ఉన్న వ్యత్యాసములను పరిశీలించండి

| ఆది అపోస్తులులు | నకిలీ అపోస్తులులు |
|---|---|
| 1) ఆది అపోస్తులులంతా ఏకత్వమును బోధించారు. | 1) త్రిత్వమును బోధిస్తున్నారు. |
| 2) యషువ మెస్సీయ నామమును ప్రచురించారు. అదే నామములో బాప్తిస్మం | 2) యేసు, జీసెస్, ఈసా అంటూ బాష బాషకు మారే పేరును ప్రచురిస్తున్నారు. |
| 3) పెళ్ళిళ్ళు చేసుకొన్నారు. (1 కొరింధీ 9:5, అ॥కార్య 18:1, 21:8,9) | 3) వివాహం నిషేదించి తిరుగుతున్నారు. (1తిమోతి 14:1-3, 5:14,15) |
| 4) షబ్బాతును ఆచరించారు. (లూకా 4:16, అ॥కార్య 17:2) | 4) షబ్బాతు అంటేనే వీళ్ళకి కిట్టదు. |
| 5) ధర్మశాస్త్రం ఉందని బోధించారు. (మత్తయి 5:17) | 5) ధర్మశాస్త్రంతో సంబంధం లేదని బోధిస్తున్నారు. |
| 6) మీసములు, గడ్డములు కలిగియున్నారు. | 6) స్త్రీవేషం వేస్తూ వాటిని తీసివేశారు. |
| 7) బైబిలు పండుగలు చేసారు. (అ॥కార్య 2:1, 20:6,16) | 7) అసలు పండుగలే లేవు. |
| 8) సమాజములలో ఇతరులకు సమయం ఇచ్చేవారు (అ॥కార్య 13:15) | 8) ఎవర్నీ బోధించనివ్వరు. (III యోహాను 9,10) |
| 9) పస్కా ఆచరించారు. (కొరింధీ 5:7,8) | 9) ప్రభురాత్రిభోజనమంటూ ఇష్టం వచ్చినపుడు ఇస్తూ ఉంటారు |
| 10) పెండ్లి అయిన వారితో కలసివున్నారు. (అ॥కార్య 18:1-3) | 10) పెండ్లి అయిన వారిని అసలు కలవనివ్వరు. |
| 11)అబద్ధ బోధకులను ఖండించారు. (అ॥ కార్య 13:6-12) | 11)వీళ్ళదే పెద్ద అబద్ద బోధ. వీరు ఎవరిని ఖండించగలరు? |
| 12)రక్తంలో ఉతుకుకున్న తెల్లని బట్టలు (ప్రకటన (7:13,14) | 12)భౌతికంగా తెల్లని బట్టలు ధరిస్తారు |
| 13)స్త్రీల సాంగత్యమున అపవిత్రులు కాని వారు. (ప్రకటన 14:4) | 13)అక్షరార్ధమైన స్త్రీ అని భ్రమిస్తున్నవారు |
| 14)ఆయన నామము (యషువ) ఆయన తండ్రి నామము (యావె) తెలిసినవారు | 14)వీళ్ళకు అసలు ఆయన నామము, ఆయన తండ్రి నామము తెలియదు. |
| 15)అపోస్తులులంతా తీర్పరులు (మత్తయి 19:28) | 15) 14400 అది వీరేనని భ్రమపడుతున్నారు. |

| ఆది అపోస్తలులు | నకిలీ అపోస్తలులు |
|---|---|
| 16)వీరి నోట ఏఅబద్దము కనబడలేదు. (ప్రకటన 14:5) | 16)వీళ్ళ బోధ దగ్గరనుండి అన్నీ అబద్ధాలే. |
| 17)వీరు అనిందుయలు (ప్రకటన 14:5) | 17)వీరిని ఎవరైనా ఎదిరిస్తే వాళ్ళపై అనేక నిందలు మోపుతారు. |
| 18)ఎలోహీం ఆజ్ఞలు గైకొనుచూ యషువను గూర్చిన విశ్వాసము గైకొను పరిశుద్ధులు, ఓర్పు కలిగినవారు. (ప్రకటన 14:12) | 18)ఆజ్ఞలు వీరికి లేవు, యషువను గూర్చిన విశ్వాసము అసలేలేదు. స్వనీతి పరులు – ఓర్పులేనివారు. |
| 19)సువార్త సేవలో పురుషునితో తిరిగిన వారు. (అ॥కార్య 15:22,26) | 19)సువార్త పేరుతో స్త్రీలను వెంట వేసుకొని తిరుగువారు. |
| 20)ఆత్మతో నడిపించబడువారు. (అ॥కార్య 16:6,7, 8:29) | 20)ట్రాన్స్‌ఫర్‌తో పంపబడువారు. |
| 21)కుటుంబము, పిల్లలు కలిగినవారు. (అ॥కార్య 21:8) | 21)గాలికి తిరుగువారు. |
| 22)తండ్రిని, తల్లిని గౌరవించువారు. (యోహాను 19:26) | 22)తండ్రిని, తల్లిని వారి మిషను కొరకు వదిలి వేయువారు. (మత్తయి 15:5) |
| 23)ఆత్మీయ జ్ఞానం కలిగినవారు (1 కొరింథీ 2:13) | 23)అక్షరార్థమున జ్ఞానము కలిగినవారు. |
| 24)విశ్వాస గృహములో జీవించువారు. (గలతీ 6:10) | 24)బ్రతకలేక మిషనులో దూరువారు. |
| 25)సమాజం పేరు వాక్యానికి అనుగుణంగా ఉంటుంది (1 తిమోతి 3:15) | 25)వీరి బోర్డు వాక్యానికి సరిపోదు. |
| 26)ఆజ్ఞలు పాటించుట ద్వారా (ద్వితీ 6:25) యావె నీతి కలిగినవారు | 26)స్వనీతిపరులు, మనుష్యులయెదుట నీతి మంతులు |
| 27)సత్య సువార్త, నిత్య సువార్త చేయువారు. (ప్రకటన 14:6) | 27)వేరొక సువార్త భ్రమపరచు ఆత్మతో చేయువారు. |
| 28) నిజ అపోస్తలులు (1 కొరింథీ 9:1–3) | 28)నకిలీ అపోస్తలులు, మోసగాండ్రైన పని వారు (2 కొరింథీ 11:13–15) |
| 29)అపోస్తలుల చిహ్నములు కలిగినవారు (2.కొరింథీ 12:12) | 29)దొంగ అపోస్తలుల వేషము ధరించిన వారు. |
| 30)అపోస్తలులు బాషలు మాట్లాడితే ఇతరులకు అర్ధం అయినవి (అ॥కార్య 2:6, 7,11) | 30)వీరి బాషలు ఎవరికీ అర్థంకావు వీరి ఆత్మ వారి ఆత్మ అయితే గదా! |

| ఆది అపోస్తలులు | నకిలీ అపోస్తలులు |
|---|---|
| 31)మెస్సీయకు తలవాల్చుకొనుటకు చోటు లేదు (మత్తయి 8:20) అపోస్తలుడైన సౌలు అద్దె ఇంట్లో ఉన్నాడు (అ॥కార్య 28:30) నిలువరమైన పట్టణం లేనివారు. | 31)వీరు స్వంత ఇండ్లు, స్థలాలు అన్ని రకాల సదుపాయాలు సేవ పేరుతో సంపాదించి విశ్వాసం అంటూ ప్రజలను మోసగిస్తు న్నారు. |
| 32)అపోస్తలులు బోధించుచుండగా చేతు లుంచగా పరిశుద్ధాత్మ పొందారు. (అ॥కార్య 8:17,18,10:44) | 32)వీరు డ్రమ్ము స్పీడుగా కొట్టి, పాట చాలా వేగంగా పాడుతూ పరిశుద్ధాత్మ పొంద మంటారు. |
| 33)అపోస్తలులు ఎవరితోను పోల్చుకోలేదు (2.కొరింథీ 10:12) | 33)వీరు మాత్రం మెస్సీయతోను, అపోస్త లుడైన సౌలుతోను తెగ పోల్చేసుకుంటారు |
| 34)వివాహితులతో కలసి సేవచేసారు (అ॥కార్య 18:1-4, 1కొరింథీ 9:5) | 34)వివాహితులను వేరైపొమ్మని రహస్య బోధలు చేస్తుంటారు. వారిని విమర్శి స్తుంటారు. |
| 35)మెస్సీయ, అపోస్తలులు ప్రజల మధ్య బహిరంగంగా బోధించారు. (యోహాను 18:20,21) | 35)వీరు తమ మిషన్ కాంపౌండ్స్‌లో తప్ప ధైర్యంగా ప్రజల ముందు బోధించలేరు. |
| 36)అపోస్తులుడైన సౌలు, తనను విమర్శించు వారికి సమాధానం చెప్పాడు. (1కొరింథీ 9:3) | 36)వీరు వీరిని విమర్శించువారికి సమాధానం చెప్పలేరు. అందుకే వేరై గుహలలో వుంటారు. |
| 37)మెస్సీయ అధికారంతో బోధించారు. (అ॥కార్య 4:13, 19,20) | 37)వీరు అధికారంగా బోధించలేరు. |
| 38)హేతువు అడుగువారికి సాత్వికముతో సమాధానం చెప్పారు. (1 పేతురు 3:16,17) | 38)ఎవరైనా వీరిని ప్రశ్నిస్తే సమాధానము చెప్పలేక వారిపై నిందలు మోపుతారు. |
| 39)బైబిలు క్యాలెండరు ననుసరించి బైబిల్ పండుగలు చేసారు. (అ॥కార్య 12:3,4) | 39)వీరికి పండుగలు లేవంట, డిశెంబరు 31 వాచ్‌నైట్ సర్వీస్ సాతానుది చేస్తారు. |
| 40)అపోస్తలులు, మెస్సీయ నిందలు భరిం చారు. నిందించు వారి కొరకు ప్రార్థిం చారు. | 40)వీరే నిందలు మోపుతున్నారు. సత్యము చెప్పే వారిని దూషిస్తున్నారు. |
| 41)ఒకే ఒక్క సువార్తను ప్రకటించారు. వేరొక సువార్త అంటే (గలతీ 1:8) కుదర దన్నారు. | 41)విడుదల సువార్త - అంటూ ఇతరులను తృణీకరిస్తున్నారు. |

| ఆది అపోస్తలులు | నకిలీ అపోస్తలులు |
| --- | --- |
| 42) విమర్శ బోధ చేసారు (1 కొరింథీ 14:24) | 42) ఎవర్నీ విమర్శించము అంటూనే వాళ్ళ పుస్తకాలలో సత్యమును అబద్దముగా వ్రాసారు. |
| 43) బెదిరింపులకు సమాధానం చెప్పారు. (అ॥కార్య 4:18,19, 5:29) | 43) వీరు బెదిరించడం, దమ్ముంటే రారా అనడం చేస్తున్నారు. |

ఇవి కేవలం కొన్ని ముఖ్యమైన ఉదాహరణలు మాత్రమే. వీటి ద్వారా నిజమైన వారెవరో దొంగలు ఎవరో మనం చాలా తేలికగా గుర్తించవచ్చును. ఈ కడవరి దినములలో వాక్యం ద్వారా అందరినీ పరిశీలించాలి. వాక్యమే మనకు గీటురాయి గనుక అందరినీ మనం ఆ గీటురాయి ద్వారా పరిశీలించి తెల్సుకోవచ్చును.

ప్రతీ ఆత్మను నమ్మవద్దని (1 యోహాను 4:1), సమస్తమును పరిశీలించి మేలైన దానిని చేప ట్టమని (1 థెస్స 5:21), మార్గములలో నిలిచి మేలుకలుగు మార్గమేదో విచారించవలసి యున్న దని (యిర్మియా 6:16) లేఖములను పరిశోధించవలసి యున్నదని (అ॥కార్య 17:11) లేఖ నాలలో మనకు తెలియపర్చబడింది. గనుక, కడవరిదినములలోని ఈ అబద్దికుల వేషదారణ వలన మోస పరచు ఆత్మలయందును, దయ్యముల బోధయందును లక్ష్యముంచి విశ్వాసభ్రష్టులు కారాదు. ఈ పెండ్లి కాని మగవాళ్ళు, ఆడవాళ్ళు వాతవేయబడిన మనస్సాక్షి గలవారై పరిశుద్ధాత్మకు వ్యతిరే కమైన బోధలు చేయుచున్నారు. గనుక చాలా జాగరూకతతో మనం వారిని వివేచించి విశ్వాస భ్రష్టత్వము నుండి బయటకు రావలసియున్నది.

ప్రియ విశ్వాసులైన మీరు ఇట్టి దుర్బోధకుల సహవాసముల నుండి బయటకు వచ్చి సత్యమును అంగీకరించి స్వతంత్రులై పరలోక రాజ్య వారసులు కావలసియున్నది.

**పెండ్లి కాని వాడు పాస్టరుకాడు, ఇల్లు, వాకిలి లేనివాడు యాజకుడు కాడు.**
**అని గ్రహించి బయటకు రండి.**

# క్రొత్త నిబంధనలో విశ్రాంతి దినములు

| | | |
|---|---|---|
| 1. | మత్తయి 4:23 | యషువ వారి సమాజమందిరములో బోధించుచు.. |
| 2. | మత్తయి 9:35 | యషువ వారి సమాజమందిరములో బోధించుచు.. |
| 3. | మత్తయి12:1-9-16 | విశ్రాంతి దినము పంటచేలబడి వెళ్ళుచుండగా.. |
| 4. | మత్తయి 13:53 | స్వదేశమునకు వచ్చి సమాజ మందిరములో బోధించుచు.. |
| 5. | మత్తయి 21:12+13 | యావె ఆలయంలో ప్రవేశించి.. బోధించుచుండగా.. |
| 6. | మత్తయి 24:20 | భవిష్యత్తులో విశ్రాంతిదినమున గూర్చి చెప్పిన వచనము.. |
| 7. | మత్తయి 28:1 | విశ్రాంతి దినము గడిచిపోయిన తరువాత.. |
| 8. | మార్కు 1:21+29+39 | విశ్రాంతి దినమున సమాజ మందిరములో బోధించు.. |
| 9. | మార్కు 2:23:28 | విశ్రాంతి దినములలో పంచచేలలో పడి వెళ్ళుచుండగా.. |
| 10. | మార్కు 3:1-5 | విశ్రాంతి దినమున ఊచచెయ్యి గలవానిని స్వస్థపరచుట.. |
| 11. | మార్కు 6:2 | విశ్రాంతి దినమున సమాజ మందిరములో బోధింపనారంభించెను.. |
| 12. | మార్కు 11:11+15 | యెరూషలేం ఆలయంలో క్రయ విక్రయము చేయువారిని వెళ్ళగొట్టుట |
| 13. | మార్కు 12:35+41 | యావె ఆలయంలో బోధించుచుంగా.. |
| 14. | మార్కు 13:1+19 | సమాజ మందిరములను గూర్చి చెప్పెను.. |
| 15. | మార్కు 16:1 | విశ్రాంతి దినము గడిచిపోగానే.. |
| 16. | లూకా 2:46,47 | యావె ఆలయంలో బోధకుల మధ్య.. |
| 17. | లూకా 4:15,16,21,31,38,44 | వాడుక చొప్పున బోధించుట.. |
| 18. | లూకా 6:1-11 | విశ్రాంతి దినములలో పంటచేలలో పడి వెళ్ళుట |
| 19. | లూకా 7:5 | సమాజ మందిరం కట్టిన శతాధిపతి.. |
| 20. | లూకా 13:10-17 | విశ్రాంతి దినము సమాజ మందిరములో బోధించుచుండగా |
| 21. | లూకా 14:1-6 | విశ్రాంతి దినమున భోజనం చేయుటకు వెళ్ళునప్పుడు |
| 22. | లూకా 19:47 | ప్రతీ దినము పగటియందు.. |
| 23. | లూకా 23:56 | విశ్రాంతి దినము తీరికగా ఉండిరి.. |
| 24. | యోహాను 5:10-18 | విశ్రాంతిదినము పుట్టు గుడ్డివానిని స్వస్థపరచుట.. |
| 25. | యోహాను 6:59 | కపెర్నహోములో సమాజ మందిరంలో బోధించుట.... |
| 26. | యోహాను 7:22-24 | విశ్రాంతి దినము సున్నతి పొందవచ్చును/స్వస్థత పొందవచ్చును |
| 27. | యోహాను 8:20 | యావె ఆలయంలో కానుక పెట్టె వద్ద.. |
| 28. | యోహాను 9:14-16 | విశ్రాంతి దినమును ఆచరించుట లేదని... (మోపిన నేరము) |
| 29. | యోహాను 10:22-25 | యావె ఆలయంలో తిరుగుచుండగా... |
| 30. | యోహాను 18:20 | యూదుల సమాజమందిరంలో ఎల్లప్పుడు బోధించితిని... |
| 31. | యోహాను 19:31 | విశ్రాంతి దినమున... |

32. అ॥కార్య॥ 1:12 విశ్రాంతి దినమున నడవదగినంత దూరము...
33. అ॥కార్య 3:19 విశ్రాంతి కాలములు వచ్చునట్లు...
34. అ॥కార్య 8:27 నపుంసకుడు ఆరాధించుటకు వచ్చిన రోజు...
35. అ॥కార్య 9:20 వెంటనే సమాజమందిరములలో బోధించుచుండెను...
36. అ॥కార్య 13:5 సలమీలో యూదుల సమాజ మందిరంలో బోధించుట...
37. అ॥కార్య 13:14, 27,42 పిసిదియలోని అంతియొకయ సమాజమందిరం...
38. అ॥కార్య 14:1 ఈకొనియలోని సమాజమందిరం...
39. అ॥కార్య॥ 15:21 ప్రతీ విశ్రాంతిదినమున ప్రతీ పట్టణములోను ఉన్నారు...
40. అ॥కార్య॥ 16:13 ఫిలిప్పీలోని సమాజమందిరం
41. అ॥కార్య॥ 17:2, 4 థెస్సలోనికలోని సమాజమందిరం...
42. అ॥కార్య॥ 17:10 బెరయ సమాజమందిరం...
43. అ॥కార్య॥ 17:17 ఏథెన్సు సమాజమందిరం...
44. అ॥కార్య॥ 18:1-4 కొరింథిలోని సమాజమందిరం...
45. అ॥కార్య॥ 18:7-11 కొరింథిలోని సమాజమందిరం...
46. అ॥కార్య॥ 18:19 ఎఫెసు సమాజమందిరం...
47. అ॥కార్య॥ 18:25 సమాజమందిరంలో.. (అపొల్లో
48. అ॥కార్య॥ 19:8 సమాజమందిరంలో... -3 నెలలు
49. అ॥కార్య॥ 20:16 పెంతెకోస్తు దినము 2:1....
50. అ॥కార్య॥ 21:27,30 యావె ఆలయంలో ఉన్న సౌలు...
51. అ॥కార్య॥ 24:11,12 యెరూషలేములో ఆరాధించుటకు...
52. అ॥కార్య 22:19, 26,11 ప్రతి మందిరములోను... సమాజ మందిరములన్నిటిలోను...

# ఆది అపోస్తలులు ఇచ్చిన బాప్తీస్మములు

ఆది అపోస్తలులు రక్షకుడైన యషువ మెస్సీయ నామంలో నీళ్ళలో ముంచి బాప్తీస్మములు ఇవ్వడం

**1. పేతురు మరియు ఇతర శిష్యులు:**

అ॥కార్య 2:38 పేతురు–మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు **యషువ మెస్సీయ నామమున బాప్తీస్మము పొందుడి;** అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు.

అ॥కార్య 2:41 కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తీస్మము పొదిరి; ఆ దినమందు ఇంచుమించు మూడువేలమంది చేర్చబడిరి.

**2. ఫిలిప్పు బాప్తీస్మమిచ్చుట:**

అ॥కార్య 8:12 అయితే ఫిలిప్పు ఎలోహీం రాజ్యమును గూర్చియు యషువ మెస్సీయ నామమును గూర్చియు సువార్త ప్రకటించుచుండగా వారతని నమ్మి, పురుషులను స్త్రీలును బాప్తీ స్మము పొంది ఫిలిప్పును ఎడబాయకుండి, సూచకక్రియలును గొప్ప అద్భుతములును జరుగుట చూచి విభ్రాంతి నొందెను.

అ॥కార్య 8:16 అంతకుముందు వారిలో ఎవనిమీదను ఆయన దిగియుండలేదు, వారు సర్వాధికారియైన యషువ నామమున బాప్తీస్మము మాత్రము పొందియుండిరి.

**3. ఫిలిప్పు సీమోనుకు బాప్తీస్మము ఇచ్చుట:**

అ॥కార్య 8:13 అప్పుడు సీమోను కూడ నమ్మి బాప్తీస్మము పొంది ఫిలిప్పును ఎడబాయకుండి, సూచకక్రియలును గొప్ప అద్భుతములును జరుగుట చూచి విభ్రాంతి నొందెను.

**4. ఫిలిప్పు నపుంసకునికి బాప్తీస్మమిచ్చుట:**

అ॥కార్య 8:36-38 వారు త్రోవలో వెళ్లుచుండగా నీళ్లున్న యొక చోటికి వచ్చినప్పుడు నపుం సకుడు– ఇదిగో నీళ్ళు; నాకు బాప్తీస్మమిచ్చుటకు ఆటంకమేమని అడిగి రథము నిలుపుమని ఆజ్ఞాపించెను. ఫిలిప్పు నపుంసకుడు ఇద్దరును నీళ్ళలోనికి దిగిరి. అంతట ఫిలిప్పు అతనికి బాప్తీస్మమిచ్చెను.

**5. అననీయ సౌలుకు బాప్తీస్మమిచ్చుట:**

అ॥కార్య 9:18 అప్పుడే అతని కన్నులనుండి పొరలవంటివి రాలగా దృష్టి కలిగి, లేచి బాప్తీస్మము పొందెను; తరువాత ఆహారము పుచ్చుకొని బలపడెను.

**6. పేతురు కొర్నేలికి బాప్తీస్మమిచ్చుట:**

అ॥కార్య 10:47 అందుకు పేతురు – మనవలె పరిశుద్ధాత్మను పొందిన వీరు బాప్తీస్మము పొందకుండ ఎవడైనను నీళ్ళకు ఆటంకము చేయగలడా అని చెప్పి యషువ మెస్సీయ

నామమందు వారు బాప్తీస్మము పొందవలెనని ఆజ్ఞాపించెను. తరువాత కొన్ని దినములు తమ యొద్ద ఉండుమని వారతని వేడుకొనిరి.

**7. అపోస్తలుడైన సౌలు లూదియకు బాప్తీస్మమిచ్చుట:**

అ॥కార్య 16:14,15 అప్పుడు లూదియయను యావెభక్తిగల యొక స్త్రీ వినుచుండెను. ఆమె ఊదారంగు పొడిని అమ్ము తుయతైర పట్టణస్థురాలు. సర్వాధికారి ఆమె హృదయము తెరచెను గనుక సౌలు చెప్పిన మాటలయందు లక్ష్యముంచెను. ఆమెయు ఆమె యింటివారును బాప్తీ స్మము పొందినప్పుడు ఆమె – నేరు సర్వాధికారినందు విశ్వాసము గలదానని మీరు యెంచితే, నా యింటికి వచ్చియుండుడని వేడుకొని మమ్మును బలవంతము చెసెను.

**8. సౌలు, సీలయు చెరసాల నాయకునికి బాప్తీస్మమిచ్చుట:**

అ॥కార్య 16:30–33 వారిని వెలుపలికి తీసుకొని వచ్చి–అయ్యలారా, రక్షణ పొందుటకు నేనేమి చేయవలెననెను. అందుకు వారు – సర్వాధికారియైన యషువనందు విశ్వాసముంచుము అప్పుడు నీవును నీ యింటివారును రక్షణ పొందుదురని చెప్పి అతనికిని అతని ఇంటనున్న వారికందరికిని ఎలోహీం వాక్యము బోధించిరి. రాత్రి ఆ గడియలోనే అతడు వారిని తీసికొని వచ్చి, వారి గాయములు కడిగెను; వెంటనే అతడును అతని యింటివారందరును బాప్తీస్మము పొందిరి.

**9. సౌలు క్రిస్పునకు బాప్తీస్మమిచ్చుట:**

అ॥కార్య 18:8 ఆ సమాజమందిరపు అధికారియైన క్రిస్పు తన యింటివారందరితో కూడ సర్వాధికారినందు విశ్వాసముంచెను. మరియు కొరింథీయులలో అనేకులు విని విశ్వసించి బాప్తీస్మము పొందిరి. 1 కొరింథీ 1:14 నా నామమున మీరు బాప్తీస్మము పొందితిరని యెవరైనను చెప్పకుండునట్లు, క్రిస్పునకును గాయియుకును తప్ప మరి యెవరికిని నేను బాప్తీస్మమియ్యలేదు. అందుకై ఎలోహీంకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి.

**10. సౌలు అనేకులకు బాప్తీస్మము ఇచ్చుట:**

అ॥కార్య 18:8 ఆ సమాజమందిరపు అధికారియైన క్రిస్పు తన యింటివారందరితో కూడ సర్వాధికారినందు విశ్వాసముంచెను. మరియు కొరింథీయులలో అనేకులు విని విశ్వసించి బాప్తీస్మము పొందిరి.

**11. సౌలు అకుల ప్రిస్కిల్లకు బాప్తీస్మము ఇచ్చుట:**

అ॥కార్య 18:24–26,28 అలెక్సంద్రియవాడైన అపొల్లో అను అక యూదుడు ఎఫెసునకు వచ్చెను. అతడు విద్వాంసుడును లేఖనములయందు ప్రవీణుడునై యుండెను. అతడు సర్వాధికారి మార్గము విషయమై ఉపదేశము పొంది తన ఆత్మయందు తీవ్రపడి, యోహాను బాప్తీ స్మము మాత్రమే తెలిసికొనినవాడైనను, యషువను గూర్చిన సంగతులు వివరముగా చెప్పి బోధించుచు, సమాజ మందిరములో ధైర్యముగా మాటలాడ నారంభించెను. ప్రిస్కిల్ల

ఆకులయు విని అతని చేర్చుకొని ఎలోహీం మార్గము మరి పూర్తిగా అతనికి వశదపరచిరి.

**12. సౌలు బాప్తీస్మమిచ్చు యోహాను శిష్యులకు బాప్తీస్మమిచ్చుట:**

అ॥కార్య 19:1–7 అపొల్లో కొరింథులలో నున్నప్పుడు జరిగినదేమనగా, సౌలు పైప్రదేశములో సంచరించి ఎఫెసునకు వచ్చి కొందరు శిష్యులను చూచి–మీరు విశ్వసించి నప్పుడు పరిశుద్ధాత్మను పొందితిరా? అని వారినడుగగా వారు పరిశుద్ధాత్మడున్నాడన్న సంగతియే మేము వినలేదని చెప్పిరి. అప్పుడతడు అలాగైతే మీరు దేనిని బట్టి బాప్తీస్మము పొందితిరని అడుగగా వారు యోహాను బాప్తీస్మమునుబట్టియే అని చెప్పిరి. అందుకు సౌలు యోహాను తన వెనుక వచ్చువానియందు, అనగా యషువ నందు విశ్వాసముంచ వలెనని ప్రజలతో చెప్పుచు, మారుమనస్సు విషయమై బాప్తీస్మమిచ్చెనని చెప్పెను. వారు ఆ మాటలు విని సర్వాధికారియైన యషువ నామమున బాప్తీస్మము నొందిరి. తరువాత సౌలు వారిమీద చేతులుంచగా పరిశుద్ధాత్మ వారమీదికి వచ్చెను. అప్పుడు వారు బాషలలో మాటలాడుటకును ప్రవచించుటకును మొదలు పెట్టిరి. వారందరు ఇంచుమించు పంౘ్రెండుగురు పురుషులు.

**13. సౌలు గాయినకు బాప్తీస్మమిచ్చుట:**

1కొరింథీ 1:14 నా నామమున మీరు బాప్తీస్మము పొందితిరని యెవరైనను చెప్పకుండు నట్లు, క్రిస్పునకును గాయియుకును తప్ప మరి యెవరికిని నేను బాప్తీస్మమియ్యలేదు. అందుకై ఎలోహీంకు కృతజ్ఞతలు చెల్లించుడి.

**14. సౌలు స్తెఫను ఇంటివారికి బాప్తీస్మమిచ్చుట:**

1 కొరింథీ 1:16 స్తెఫను ఇంటివారికిని బాప్తీస్మమిచ్చితిని; వీరికి తప్ప మరి ఎవరికైనను బాప్తీస్మమిచ్చితినేమో నేనెరుగను.

**15. సౌలు గలతీయులకు బాప్తీస్మమిచ్చుట:**

గలతీ 3:27 మెస్సీయలోనికి బాప్తీస్మము పొందిన మీరందరు మెస్సీయను ధరించుకొని యున్నారు. అ॥కార్య మరి ఎవనివలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము.

అపోస్తలులు బోధించిన నాము యషువ మెస్సీయ (మొదటి శతాబ్దము)
రోమన్స్ బోధించే నామము ఈసోస్ క్రిస్టోస్ (2వ శతాబ్దము)
ఇంగ్లీష్‌వారు బోధించిన నామము జీసస్ క్రైస్ట్ (17వ శతాబ్దము)
హిందీవారు బోధించిన నామము ఈసామస్సీ (18వ శతాబ్దము)
తెలుగువారు బోధించిన నామము యేసుక్రీస్తు (1818లో వచ్చింది)
కాని మనం వెంబడించవలసింది అపోస్తలులు ఉపయోగించిన నామమే. ఈ నామము లోనే రక్షణ (అ॥కార్య 4:12) అపోస్తలులు, ఆనాటి విశ్వాసులందరూ యషువ మెస్సీయ

నామముననే బాప్తీస్మములు పొంది బాప్తీస్మములు ఇచ్చినారు. ఆనాడు శాస్త్రులు, పరిసయ్యులు, సద్దుకయ్యులు, ప్రధానయాజకులు ఆ నామమును బోధించవద్దని అపోస్తలులను రకరకాలుగా హింసించారు. నేడు వారి ఆత్మే క్రైస్తవ బోధకులలో ఉండి యషువ మెస్సీయ నామమును బోధించువారిని రకరకాలుగా బాధించుచూ, హింసించు చున్నారు. క్రైస్తవ విశ్వాసులను గూర్చి యషువ ఒక మాట చెప్పాడు యోహాను 5:43 చదవండి. "నేను నా తండ్రి నామమున వచ్చి యున్నాను; మీరు నన్ను అంగీకరింపరు. మరియొకడు తన నామమున వచ్చిన యెడల వానిని అంగీకరింతురు." చూసారా! ఆయన చెప్పినట్లే జరుగుతుంది. ఈనాడు చాలామంది క్రైస్తవ బోధకులు, విశ్వాసులు **"యషువ మెస్సీయ"** నామం అనగానే హేవ్యభావం వ్యక్తపరుస్తున్నారు. కొందరైతే అది మాకు తిరగడం లేదని, మరి కొందరైతే అసలు నామంతో పనిలేదని, అది హెబ్రీలో అలాగని : ఇలా రకరకాల సాకులు చెపుతూ రక్షణ నామమును త్రోసిపుచ్చి వేస్తున్నారు. ఈ నామమునే అసహ్యించుకుంటున్నారు. పిచ్చి పిచ్చి వ్యాఖ్యానాలు చేస్తున్నారు. ఈ నామమును బోధించువారిని అబద్ధబోధకులని కూడా బోధకులు ప్రచారం చేస్తున్నారు. ఈ నామం విషయంలో అపోస్తలులు అవమానం పాలుపొందారు చదవండి (అ॥కార్య 4:17,18, 5:40,41) ఆది అపోస్తలులు బాప్తీస్మము యిచ్చినట్లుగా ఒక్క క్రైస్తవ బోధకుడు కూడా యషువ మెస్సీయ నామమున బాప్తీస్మములు యివ్వడంలేదు. తండ్రి కుమార పరిశుద్ధాత్మ అంటూ బిరుదులలో బాప్తీస్మములు ఇస్తున్నారు. జీసస్ క్రైస్ట్ అని అంటూ ఇంగ్లీషు వారు మోసం చేస్తున్నారు. మన తెలుగు పాస్టర్లు కూడా తండ్రి కుమార పరిశు ద్ధాత్మ అంటూ మరి కొందరు యేసుక్రీస్తు నామము అంటూ ముంచి తప్పుడు బాప్తీస్మములు ఇస్తున్నారు. వాటి ద్వారా రక్షణ అనేది పొందడం జరగని పని. - యషువ మెస్సీయ నామములో బాప్తీస్మము పొందలేనివారికి రక్షణ లేదు. యషువ మెస్సీయ నామమును బోధించనివారు అబద్దబోధకులే. యషువ మెస్సీయ నామమును గౌరవించని వారు ఎవరైన వారు నూటికి నూరుశాతం సాతాను సంబంధులే అని గుర్తించుకొని ఆయన నామమును గౌరవించడం నేర్చుకోండి (ప్రకటన 14:1).

# మానవ పద్ధతులు, డినామినేషన్ రూల్స్, రెగ్యులేషన్స్ ప్రకారం నడుచువారు పరలోక రాజ్యమునకు వారసులు కారు

1. మనుష్యులు ఆజ్ఞలు పద్ధతులు ...................................... (కొలస్సీ 2:20)
2. మనుష్యులు కట్టడలు ...................................................... (తీతు 1:14)
3. మనుష్యులు కల్పించిన పద్ధతులు...................................... (మత్తయి 15:9)
4. మనుష్యులు సంగతులు ఆలోచించువారు ...................... (మత్తయి 16:23)
5. మనుష్యుని నిందలకు భయపడువారు ........................... (యెషయా 5:17
6. మనుష్యులకు భయపడేవారు ........................................ (యెషయా 51:12)
7. మానవ భయభక్తులు గలవారు ..................................... (యెషయా 29:13)
8. మానవ కట్టడలు అనుసరించేవారు ................................. (మీకా 6:16)
9. మానవ పద్ధతులు అనుసరించేవారు ............................ (హోషేయ 5:11)
10. సమాజానికి భయపడేవారు ........................................ (యోహాను 12:42)
11. ప్రజల వెలివేతలకు భయపడువారు ............................. (యెషయా 8:12)
12. మహా సమూహమునకు భయపడువారు ............................. (యోబు 31:34)
13. శోధనలకు, శ్రమలకు, హింసలకు భయపడువారు............... (మార్కు 4:17)
14. పిరికివారై భయపడి కృంగువారు ...................................... (ద్వితీ 20:1-9)
15. పనికిమాలిన వారిని వెంబడించువారు ........................... (2సమూ20:1,2)
16. లాభం కోసం, కేవలం తిండి కోసం నమ్ముకొనేవారు..... (యోహాను 6:26,27)
17. పదవుల కోసం, పొలాల కోసం ప్రాకులాడేవారు .............. (మత్తయి 23:23)
18. సెంటిమెంట్స్ కలిగినవారు................................... (మత్తయి 8:21,22)
19. న్యాయసభలకు, చెరసాలకు భయపడువారు ..................... (లూకా 21:22)
20. ఐహిక విచారం వల్ల అణచివేయబడినవారు...................... (మార్కు 4:19)

పరలోకమునకు అర్హులు కారు. కావున లేఖనములను పరిశీలించి, పరిశోధించి (అ॥ కార్య 17:11) సత్యమును గ్రహించవలసిన బాధ్యత ప్రతీ వ్యక్తికి వున్నది. మానవ కల్పిత బోధలు బోధించువారు కొన్ని సార్లు బైబిలు నుండే వాక్యములు చూపిస్తారు. కాని అవి సంపూర్ణమైన అర్థము నియ్యవు. అక్షరజ్ఞానము వేరు ఆత్మజ్ఞానము వేరు. వాక్యము సత్యము. వాక్య సారాంశము సత్యము. గనుక చాలా జాగరూకతతో వాక్యమును ధ్యానించి పరిశీలించ వలసి యున్నది. మీ అనుమానాలు, సందేహాలు మాకు వ్రాయండి. మానవకల్పిత బోధల నుండి బయటకు రండి. సత్యమును గ్రహించండి.

**గమనిక : "కాబట్టి మీలో ఎవరి నాశనము విషయమైనను నేను దోషిని కానని నేడు మిమ్మును సాక్ష్యము పెట్టుచున్నాను. ఎలోహీం సంకల్పమంతయు మీకు తెలుపకుండా నేనేమియు దాచుకొనలేదు" అ॥కార్య 20:26,27**

**జాగ్రత్త : "మనము సత్యమును గూర్చి అనుభవ జ్ఞానము పొందిన తరువాత బుద్ధి పూర్వకముగా పాపము చేసిన యెడల పాపమునకు బలి యికను ఉండదు గాని న్యాయపు తీర్పునకు భయముతో ఎదురుచూచుటయు, విరోధులను దహింపబోవు తీక్షణమైన అగ్నియు నికను ఉండును" హెబ్రీ 10:26,27. గనుక జాగ్రత్త.**

"మీకు సంపూర్ణమైన సత్యమును గూర్చిన వివరణ కావలసినచో, సత్యాన్వేషులైన మీకొరకు తెలుగులోను, ఇంగ్లీషులోను ఒక మంచి వెబ్‌సైటును మేము పెట్టుట జరిగినది. దయతో మీరు మన వెబ్‌సైట్ **(www.aotle-india.org)** ను దర్శించండి. అందులో అనేకమైన వర్తమానములు మీ కొరకై పొందుపరచాము".

**ఆత్మ సమాజములతో చెప్పుచున్న మాట చెవిగలవాడు వినును గాక" ప్రకటన 2:7**

# క్రైస్తవులైన మీరు పాత నిబంధన పాటించుట లేదా?

విశ్రాంతి దినము (షబ్బాత్) అనేసరికి వెంటనే అది పాత నిబంధన అనడం క్రైస్తవులకు పరిపాటి అయ్యిపోయింది. కాని వాస్తవానికి క్రైస్తవ బోధకులు అందరూ పాతనిబంధననే అనుసరిస్తున్నారు. పాత నిబంధనలోని విషయాలే చాలావరకూ పాటిస్తున్నారు. పాత నిబంధనలో చెప్పినవే కాపీ చేసి బ్రతుకుతున్నారు. కాదనడానికి వీలు కాని ఆధారములు నేను చూపిస్తున్నాను చూడండి.

1. పాత నిబంధన ప్రకారం పాపం పోవాలంటే రక్తమే దానికి పరిహారం. పాపములన్నీ కూడా రక్త ప్రోక్షణవలనే పోయినవి. అదే నమూనాను అనుసరించి మెస్సీయ రక్తము ద్వారా పాపములను పోగొట్టుకొనుచున్నారు. అది పాతనిబంధనలోని నియమమే గదా! నిర్గమ 24:5-9, హెబ్రీ 9:22, 1యోహాను 1:7
2. క్రైస్తవ బోధకులందరూ మారుమనస్సు పొందమని బోధలు చేస్తున్నారు. ఇదీ పాత నిబంధనలోని నియమమే కదా! ఆదికాండం నుండి మలాకీ వరకూ చూస్తే మనుష్యులను మారుమనస్సు పొందమని పరమతండ్రి ఆజ్ఞాపించలేదా? అదీ పాత నిబంధన బోధయే గదా! యోనా నీనెవె పట్టణమునకు మారుమనస్సును గూర్చి బోధించలేదా?
3. క్రైస్తవ బోధకులందరూ బాప్తిస్మం పొందమని బోధిస్తున్నారు. అసలు బాప్తీస్మానికి మూలము ఎక్కడ? 1కొరింథీ 10:2 చదవండి. బాప్తీస్మము కూడా పాత నిబంధన నియమమే కదా! విశ్రాంతి దినము పాటించటమే పాత నిబంధన నియమమా? మరి బాప్తీస్మం పొందటం పాత నిబంధన నియమము కాదా? ఏమి పిచ్చి క్రైస్తవ బోధకులు వీరంతా!
4. ఆరు దినములు పనిచేసి ఏడవదినము విశ్రమించుట పాత నిబంధన నియమము (నిర్గమ 20:9, లూకా 13:14) అయితే మరి వీరు చేస్తున్న పని ఏమిటి? సోమవారం నుండి శనివారం వరకూ ఆరు దినములు పనులు చేసుకుంటూ, ఉద్యోగములు చేసుకుంటూ వారమునకు ఒక్క దినమున ఆరాధనకు కూడుట పాత నిబంధన నియమము కాదా? ఇది అడిగితే ఆదివారం పాస్టరుగారు ఒకాయన ప్రతీ దినము దేవాలయములో కూడుకున్నారని (అ॥కార్య 2:46) చూపించారు. సరే దానిని మీరు నమ్ముతారా? అని అడిగితే నమ్ముతాము అన్నారు. అలాగైతే మీరు ఆదివారం చర్చి తలుపులు ఎలా తెరుస్తు ఆరాధన చేస్తున్నారో అదేవిధంగా సోమ, మంగళ, బుధ, గురు, శుక్ర, శనివారములు కూడా తెరిచి ఆరాధించండి అన్నాను. ఇక మీ విశ్వాసులు ఎవరూ పనులకు గాని ఉద్యోగాలకు గాని వెళ్ళకూడదు, వెళ్ళవలసిన అవసరత కూడా ఉండదు అన్నాను. దెబ్బతో నోరుమూసుకున్నాడు. ఇలాంటి కొన్ని కొన్ని వాక్యములు చూపించడానికే గాని ఆచరించడానికి పనికిరావు. గనుక మోసపోకండి.

5. పాత నిబంధన నియమము ప్రకారం ఇంటిపై పిట్టగోడపై కట్టమన్నారు (ద్వితీ 22:8). మరి ఈనాడు క్రైస్తవులమని చెప్పుకునే వీరు, క్రొత్త నిబంధన భక్తులం అని చెప్పుకునే వీరు వీరి డాబాలకు పిట్టగోడలు ఎందుకు కడుతున్నారు? ఇది పాత నిబంధన నియమము కదా!

6. పాత నిబంధన నియమము ప్రకారము ఒక వ్యక్తి బహిర్భూమికి వెళ్ళేటప్పుడు త్రొల్లిక తీసుకొని గొయ్యి త్రవ్వి అందులో కూర్చుని మలమును మట్టితో కప్పి పెట్టుమని చెప్పబడినది (ద్వితీ 23:12-14). మరి ఇప్పుడు అదే గొయ్యిని 10-15 సం॥రాల వరకూ సరిపడేదానిలా సెప్టిక్ లావెట్రీ కడుతున్నారు. ఇది పాత నిబంధన నియమమే కాదా?

7. పాత నిబంధన నియమము ప్రకారము యూదులు లేక ఇశ్రాయేలీయులు అన్యులను వివాహమాడరాదు. వివాహమాడరు. మరి క్రొత్త నిబంధన భక్తులం అని చెప్పుకునే ఈ క్రైస్తవులు అన్యులను పెండ్లి చేసుకోవద్దని బోధించుట లేదా? విశ్వాసులు అవిశ్వాసులను పెండ్లి చేసుకోకూడదని చెప్పుట లేదా? బాప్తీస్మం తీసుకోకపోతే పెండ్లిండ్లు చేస్తున్నారా? ఇది పాత నిబంధన నియమము కాదా?

8. పాత నిబంధన నియమము ప్రకారం బహిష్టుయైన స్త్రీ కూడరాదని వాక్యం వివరిస్తున్నది. అయితే క్రొత్త నిబంధన ప్రకారం బహిష్టుయైన స్త్రీని కూడవచ్చునా? క్రైస్తవులందరూ అలాగే కూడుతున్నారా (లేదే) మరి ఈ నియమము పాత నిబంధనలో కాక క్రొత్త నిబంధనలో ఉన్నదా?

9. వావివరుసలు పాత నిబంధనలోనే ఉన్నాయి (లేవీ 18:6-23) అమ్మ, అక్క, చెల్లి, పెద్దమ్మ, పిన్నమ్మ మొదలగు వావివరుసలు అన్నీ పాత నిబంధన నియమములు అనుసరించుట లేదా?

10. ఆరాధన చేయటం అనుననది పాతనిబంధన నియమములోనే చెప్పబడినది. (యెహె 46:3,9) మరి క్రొత్త నిబంధన అని చెప్పుకునే క్రైస్తవులు ఆరాధన చేయుట పాత నిబంధన నియమమును బట్టే కదా! కాదా? అదే విధంగా పాస్టర్లు దశమభాగం తీసుకోవటం లేక వర్థిల్లిన కొలదీ విశ్వాసుల దగ్గర తీసుకోవటం పాత నిబంధన నియమము కాదా?

11. పురిటాలుకు సంబంధించిన విధులు పాత నిబంధన నియయములోనే ఉన్నవి (లేవీ 12వ అధ్యాయం) భార్య ప్రసవవేదన సమయం వచ్చేసరికి అమ్మగారింటికి పంపించేసి 3 నెలలు తర్వాత లేక 6 నెలల తర్వాత తీసుకు తెచ్చుకోవటం పాత నిబంధన నియమము కాక క్రొత్త నిబంధన నియమమా? వెనుకటికి ఎవడో అన్నాడట "నేను మాంసం ముక్కలు తినను గాని దానిలో పులుసు మాత్రం తింటానని" అలాగుంది ఈ నామకార్ధ క్రైస్తవుల, క్రైస్తవ బోధకుల తంతు. అనుభవించేవి, కాపీ కొట్టేవి అన్నీ పాతనిబంధన నియమములు

పైకి చెప్పేవి మాత్రం క్రొత్త నిబంధన మాటలు అంటూ వాళ్ళని వాళ్ళు మోసగించు కుంటున్నారు.

12. లా అండ్ ఆర్డర్ అంతా ధర్మశాస్త్రము మీదే ఆధారపడి ఉంది. ఇది తప్పు, ఇది ఒప్పు అని చెప్పగలుగుతున్నారంటే దానికి గల ఆధారం ధర్మశాస్త్రము మాత్రమే : ధర్మశాస్త్రము లేకపోతే :

పాపమంటే తెలియదు ............................................ రోమా 4:15

పాపము నిరూపింబడదు ........................................రోమా 7:7,8

13. పాత నిబంధన నియమం ప్రకారం విగ్రహారాధన చేయరాదు అందుకే గదా క్రైస్తవ బోధకులు సిలువలు, ఫొటోలు తప్పు అని బోధిస్తున్నారు.

14. పాత నిబంధన నియమము ప్రకారం యౌవ్వన కాలమందే సేవకు రావాలి. (సంఖ్యా 4:3,23) అందుకే గదా క్రైస్తవ బోధకులు రిటైర్డ్ ఉద్యోగస్థులు తదితరులను దేవునిచే పిలువబడిన బోధకులు కారు అని అంటున్నారు. యౌవన కాలంలో దేవుని కాడిని– దేవుని సేవను చేయాలని ఇప్పటి పాస్టర్లు యౌవనస్థులను పురికొల్పుట పాత నిబంధన నియయమే గదా? వి॥వా 3:27

15. దీవెనలు శాపములు ద్వితీ 28 అధ్యాయము పాత నిబంధన నియమములే గదా మరి ఈ క్రొత్త నిబంధన బోధకులు దీవించటం, శపించటము ఏమిటి? ఇది పాత నిబంధన నియమము గదా? యషువ మెస్సీయ ధర్మశాస్త్రమును కొట్టివేయుటకు రాలేదు (మత్తయి 5:17,18). నెరవేర్చి కొట్టి వేసాడంటారు క్రైస్తవుల్లోని అబద్ధ బోధకులు. ఒకతను అన్నాడు "విశ్రాంతి దినము మనుష్యుల కొరకే గాని మనుష్యుడు విశ్రాంతి దినము కొరకు కాదు" అని (మార్కు 2:27,28) చూపించాడు. దీని అర్థమేమిటి అని అడిగితే విశ్రాంతి దినముతో మనుష్యులకు సంబంధం లేదని తేల్చి చెప్పారు. సరే నీవు అన్న మాటకు కట్టుబడి ఉంటే ఈ వాక్యానికి అర్థం చెప్పమని 1కొరింథీ 11:9 చూపించాను. మరియు స్త్రీ పురుషుని కొరకే గాని పురుషుడు స్త్రీ కొరకు సృష్టింపబడలేదు. నీవు చూపించిన మార్కు 2:27 ప్రకారం 1కొరింథీ 11:9 వచనానికి నీవు అర్థం చెప్పగలిగితే విశ్రాంతి దినమునకు మనుష్యులకు ఎలాంటి సంబంధం ఉందో తేలిపోతాది అన్నాను. సమాధానం లేదు. కొంతమంది కొలస్సీ 2:16 చూపిస్తారు. దానికి మీరు 1తిమోతి 5:14 చూపించి రెండు వాక్యములకు అర్థం చెప్పమని అడిగితే తేలిపోతాది. సాతాను వాక్యం చూపించి మోసగించగలడు. కాని పరమతండ్రి సంబంధులు జీవవాక్యం (ఫిలిప్పీ 2:16) కలిగి వుంటారు. గనుక వారిని జయించగలరు.

యెహోవ సాక్షులు, క్రిస్టడెల్ఫియన్స్, దేవుని సంఘం, యావె సమాజం మొదలగు వారు తండ్రి వేరు – కుమారుడు వేరు అని బోధిస్తు ఇద్దరికి సంబంధించిన వాక్యములు వ్రాసుకుని

వాటితో వాదిస్తూ ఉంటారు. ఇది మరీ చండాలమైన వాదన. పూర్తి అక్షరానుసారమే గాని ఆత్మీయత కనిపించదు. వాళ్ళు చూపించిన రిఫరెన్సులనే నమ్మించాలని ప్రయత్నిస్తూ ఉంటారు. ఒకతను హెబ్రీ 1:1,2 చూపించి కుమారుని ద్వారా ప్రపంచాలను నిర్మించాడు అన్నాడు. ఆ కుమారుడే నిత్యుడగు తండ్రి అని యెషయా 9:6 చూపించాను. ఇద్దరు కలిసి సృష్టిని తయారు చేసారు అని ఆదికాండంలోని మనము–మనపోలిక మొదలగు మాటలు చూపించాడు. కాని ఒక్కడే అని యోబు 9:8 చూపించాను. తండ్రి కుడిపార్శ్వమున కూర్చున్నాడని వాక్యం చూపించాడు. స్తెఫను ఆయనను కుడి పార్శ్వమున చూసాడని చెప్పాడు. కుడిపార్శ్వమున ఎడమ పార్శ్వమున దూతలున్నారని (1రాజులు 22:19) ఆయన ఆరోహణుడై తేజోమయు డయ్యాడని (1తిమోతి 3:16) నేను చూపించాను. అంతే: నేను నమ్మను అన్నాడు. నీ నమ్మకముతో నాకు సంబంధం లేదు అన్నాను. నేను ఒక్కడనే నమ్ముతాను, నీవు ఇద్దరు కాకపోతే ముగ్గురని నమ్ము లేదా మూడు వందల లేక మూడు వేలమంది అని నమ్ము నాకు అనవసరం అన్నాను. వాదములు ఇలాగే ఉంటాయి. కాని మర్మములు పరమతండ్రి ఆయన బిడ్డలకే బయలు పరుస్తాడు గాని అందరికీ కాదు (ఆమోసు 3:7, మత్తయి 13:11) ఇలాగైతే కలిసి ఉండడం కష్టం అన్నాడు. గోధుమలు–గురుగులు కలిసే ఉంటున్నాయి అన్నాను. ఎన్నో డినామినేషన్లు, మిషన్లు, గ్రూపులుగా ఉన్న క్రైస్తవులే కలిసి ఉంటున్నారు. ఇంట్లో ఎన్ని గొడవలు కలిగిన భార్య–భర్తలు కలిసే ఉంటున్నారు. నీ రక్తసంబంధులు, నీ బంధువులు, నీ అన్నదమ్ములు, నీ తండ్రి తల్లి తప్పుడు వాళ్ళయినా వాళ్ళతో నీవు కలిసి ఉండటం లేదా? అని అడిగితే అది వేరు అన్నాడు. ఇక్కడ ప్రతీవాడు వాడి స్వార్థమునకు, వాడి స్వంత ఇష్టాన్ని నెరవేర్చుకోవడానికే గాని తండ్రి చిత్తమును చేయడానికి గాని గ్రహించడానికి గాని లేరు. గనుక సత్యమెరిగిన మనము అట్టి వదరుబోతుల నోర్లు మూయించవలసి యున్నది.

విశ్రాంతి దినము ఆచరించేవాళ్ళు క్రైస్తవులకు సమాధానం చెప్పడానికి భయపడాల్సిన పనిలేదు. ఎందుకంటే వాళ్ళు కూడా పాత నిబంధన నియమములే అనేకము ఆచరిస్తున్నారు. నేను కేవలం మచ్చుకు కొన్ని మాత్రమే వ్రాసాను. 613 ఆజ్ఞలు చదవండి. అందులో ఎన్ని ప్రపంచంలోని ప్రజలు ఆచరిస్తున్నారో పరిశీలనగా చదవండి. మీకే తెలుస్తుంది. విడాకులు తీసుకోకుండా పెండ్లి చేసుకోకూడదనేది కూడా పాత నిబంధన పాటిస్తున్నారనుట అవివేకము. అది క్రైస్తవుల బుద్ధిహీనత. కనుక వాక్యమెరిగిన మీరు వారికి వాక్యం ద్వారా బుద్ధి చెప్పండి. బుద్ధి చెప్పటం కూడా బోధలో ఒక భాగం (మత్తయి 3:7, 1థెస్స 5:14, 1కొరింథీ 10:11) షలోం...!

# సువార్తకు అడ్డుబండలు విశ్వాసులు, సువార్తికులే

నా పక్షము నుండని వాడు నాకు విరోధి, నాతో కలిసి సమకూర్చనివాడు చెదరగొట్టువాడు (మత్తయి 12:30, లూకా 11:23) అని మెస్సీయ అంటున్నాడు. సువార్తకు శత్రువు ఎవరు అనగానే సాతాను అని మనమంతా వెతుక్కోకుండా చెప్పేస్తాము కాని చూడండి సువార్తకు ఎవరు శత్రువులుగా ఉంటున్నారో?

1. ఒకసారి కొందరు చిన్నపిల్లలను యషువ మెస్సీయ నొద్దకు తీసుకుని వచ్చి వారిని దీవించాలని కోరినప్పుడు యషువ శిష్యులు వారిని గద్దించి వెలుపలకు పంపించెయ్యడానికి ప్రయత్నించారు. (మత్తయి 19:13-15, మార్కు 10:13-16, లూకా 18:15-17)
2. యషువ మెస్సీయ గొప్ప సమూహము మీద కనికరపడి భోజనము పెడదామని ఆయన చూస్తుంటే ఆయన శిష్యులు వారిని పంపించెయ్యమని సలహా చెప్తున్నారు. (మత్తయి 14:14,15, మార్కు 6:35,36, లూకా9:11,12)
3. యషువ మెస్సీయ తనకు కలుగబోయే శ్రమలను, హింసలను గూర్చి చెబుతుంటే కేఫా (పేతురు) తండ్రి చిత్తము నెరుగకుండా సాతాను ప్రేరేపణకు లోబడి ఆయనను గద్దిస్తున్నాడు. (మత్తయి 16:21-23, మార్కు 8:31-33)
4. రూపాంతర కొండదగ్గర దర్శనం చూసిన పేతురు ఇక్కడే ఉండిపోదాం నీకిష్టమైతే పర్ణశాలలు కడతాను అంటున్నాడు (మత్తయి 17:3,4, మార్కు 9:5, లూకా 9:33) పేతురు ఏమి చెపుతున్నాడో తనకే తెలియదు.
5. యషువ మెస్సీయ నామంలో ఒకడు దయ్యములను వెళ్ళగొట్టుట చూచిన శిష్యులు, అతడు వారిని వెంబడించుట లేదని అతనిని ఆటంకపరుస్తున్నారు. (మార్కు 9:38-40, లూకా 9:49-50).
6. యషువ మెస్సీయ చేర్చుకోవడానికి ఇష్టపడని సమరయులను చూయి ఆకాశము నుండి అగ్ని దింపి నాశనం చేయటం నీకిష్టమా? అని ఆయనను శిష్యులు అడుగుతున్నారు. (లూకా 9:52-55)
7. యషువ మెస్సీయ కోసం ఒక స్త్రీ అత్తరు తెచ్చి ఒక మంచి కార్యము చేయుచుండగా ఆయన శిష్యులు - ఆ నష్టమెందుకు అని కోపపడుచున్నారు (మత్తయి 26:6-13, మార్కు 14:3-9, యోహాను 12:3-8).
8. యషువ మెస్సీయ ఒక తల్లి చేసిన మనవికి ఎంతో మృదువుగా సమాధానం చెప్పి పంపించగా ఆయన శిష్యులు వారి మీద కోపపడుచున్నారు (మత్తయి 20:20-28, మార్కు 10:35-45)

9. యషువ మెస్సీయ ఎదురైన సమస్యలలో ఆయన శిష్యులు కత్తి ఉపయోగించారు (మత్తయి 26:50,51)

10. అలాగైతే ఎవడు రక్షణ పొందగలడు? (మత్తయి 19:25) అని రక్షకుడ్ని దగ్గర పెట్టుకుని అడుగుతున్నాను. పైన చూపిన ఉదాహరణలన్నిటిలోనూ యషువ మెస్సీయ శిష్యులు యషువ మెస్సీయ ఆత్మను ఎరుగక, ఉద్దేశ్యమును ఎరుగక, గద్దించబడ్డారు. సిద్ధుడైన ప్రతివాడును తన బోధకుని వలె ఉండును అని లూకా 6:40 చెప్తుంది యషువ మెస్సీయ కూడానే ఉంటూ ఆయన మనస్సును, ఆయన ఆత్మను గ్రహించిన సిద్ధులైన శిష్యులు ఎక్కడ? ఆనాడు జరిగినదే ఈనాడు జరుగుతుంది.

అపోస్తలుల కాలంలో అపోస్తలులు యావె వాక్యము బోధించుటకే ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చి (అ॥కార్య 6:2) వాళ్ళ బాధలు వారు పడుతూ ఉంటే, శిష్యులు సంఖ్య విస్తరించి భోజనాల దగ్గర విధవరాండ్రను చిన్నచూపు చూసిన సంగతులపై సణుగులు వినబడ్డాయి. (అ॥కార్య 6:1), ఏదో ఒక్కొక్కచోట ఏదో ఒకొక సమస్య తలెత్తుతూనే ఉంటుంది. ఈ సమస్యలు సువార్తకు అడ్డుబండలుగా తయారవుతున్నాయి. సమాజము చేసే శాపగ్రస్త పనులను బట్టి సమాజకాపరికి తలదించుకునే స్థితి (యెహోషువ 7:10-12) ఏర్పడుతుంది. నాయకులను దుఃఖపరిచే స్థితిలో విశ్వాసులు ఉంటే వాళ్ళు వర్థిల్లరు (హెబ్రీ 13:17) భోజనముబట్టి ఎలోహీం పనిని పాడుచేయకండి (రోమా 14:20, హెబ్రీ 13:9) సువార్తకు అడ్డుబండలుగా జీవించకండి. సమస్య వచ్చినప్పుడు పరిష్కారం వెతుక్కోవటం పరమతండ్రి బిడ్డల లక్షణమై యుండగా, వెనక్కి వెళ్ళిపోవటం లేదా విశ్వాసం వదులుకోవటం అనునది సాతాను ప్రేరేపణ. అపోస్తలుడైన సౌలు హెబ్రీయులకు చెప్తున్న మాటలను చదవండి (హెబ్రీ 10:32-39) నాగటి మీద చెయ్యిపెట్టి వెనక్కి తిరిగి చూడకూడదు (లూకా 9:62) వెనకున్న వాటిని మరచి ముందున్న వాటికై వేగిరపడాలి (ఫిలిప్పీ 3:13-15). ఐహిక విచారము వలన ధన మోసము వలన నిష్ఫలులము కారాదు (మత్తయి 13:22). శ్రమలు హింసలు కలుగగానే తొట్రిల్లిపోకూడదు (మత్తయి 13:21). అభ్యంతర పడిపోకూడదు సమస్యలకు ఎక్కువ ప్రాముఖ్యత యిచ్చి విశ్వాసమును పోగొట్టుకోకూడదు (హెబ్రీ 6:4-6). దేమా వలె (2తిమోతి 4:10) లోకంలో కలిసిపోకూడదు. సమస్యలను బూతఅద్దాలతో చూసుకుంటూ సహవాస మును, సహోదరులను విడిచిపోకూడదు (2తిమోతి 4:16) ఈ విశ్వాస జీవితంలో ఎక్కడో ఏదో ఒక సమస్య తలెత్తుతూనే ఉంటుంది.

అయితే అపోస్తలుడైన సౌలువలె మనం చెప్పగలిగే స్థితిలో ఉండాలి. దయతో ఈ వచనాలు చదివి (రోమా 8:35-39) మన మనస్సులను స్థిరపరుచుకుందాం. సువార్తకు అడ్డుబండలుగా ఉండకుందుము గాక! సమస్య వచ్చినప్పుడు పరిష్కారం వెతుక్కోవటం పరమ తండ్రి బిడ్డల మంచి లక్షణం.

# విశ్వాసీ! నీవు ఏ కట్టులో ఉన్నావు?

పరిశుద్ధ గ్రంథం చాలా కట్లు గూర్చి మాటలాడుతుంది. అయితే ఆ కట్లలో నుండి నీవు బయటకు రావాలి. లేకపోతే నీకు పరలోకం ఉండదు. ఇందులో నీవు ఏ కట్టులో ఉన్నావో ఒక్కసారి స్వపరీక్ష చేసి చూడు.

1. **బంధుకట్టు** : ఈ ప్రజలు బంధుకట్టు అని చెప్పినంతయు బంధుకట్టు అనుకొనకుడి వారు భయపడుదానికి భయపడకుడి దానివలన దిగులుపడకుడి యెషయా 8:12.
2. **సంఘకట్టు :** వాని తల్లిదండ్రులు యూదులకు భయపడి అలాగు చెప్పిరి; ఎందుకనిన ఆయన క్రీస్తు అని యెవరైనను ఒప్పుకొనిన యెడల వానిని సమాజ మందిరములో నుండి వెలివేతుమని యూదులు అంతకు మునుపు నిర్ణయించుకొనియుండిరి. యోహాను 9:22 ఆదివారము సాయంకాలమున శిష్యులు యూదులకు భయపడి తాము కూడియున్న యింటి తలుపులు మూసికొనియుండగా యషువ వచ్చి మధ్యనునిలిచి మీకు సమాధానము కలుగును గాక అని వారితో చెప్పెను యోహాను 20:19.
3. **కులకట్టు :** వారిలో ఒక భాగము సద్దూకయ్యులును మరియొక భాగము పరిసయ్యులునై యున్నట్టు సౌలు గ్రహించి –సహోదరులారా, నేను పరిసయ్యుడను పరిసయ్యుల సంతతి వాడను; మనకున్న నిరీక్షణను గూర్చియు, మృతుల పునరుత్థానమును గూర్చియు నేను విమర్శింపబడుచున్నానని సభలో బిగ్గరగా చెప్పెను. అతడాలాగు చెప్పినప్పుడు పరిసయ్యులకును సద్దూకయ్యులకును కలహము పుట్టినందున ఆ సమూహము రెండు పక్షములు ఆయెను. సద్దూకయ్యులు పునరుత్తానము లేదనియు, యావెదూతయైనను ఆత్మయైనను లేదనియు చెప్పుదురు గాని పరిసయ్యులు రెండును కలవని యొప్పుకొందురు. అప్పుడు పెద్దగొల్లు పుట్టెను; పరిసయ్యుల పక్షముగా ఉన్న శాస్త్రులలో కొందరు లేచి – ఈ మనుష్యుని యందు ఏ దోషమును మాకు కనబడలేదు; ఒక ఆత్మయైనను యావెదూత యైనను అతనితో మాటలాడియుంటే మాటలాడి యుండవచ్చునని చెప్పుచు తగవులాడిరి. కలహమెక్కువైనప్పుడు వారు సౌలును చీల్చివేయుదురేమో అని సహస్రాధిపతి భయపడి – మీరు వెళ్ళి వారి మధ్య నుండి అతనిని బలవంతముగా పట్టుకుని కోటలోనికి తీసుకొని రండని సైనికులను ఆజ్ఞాపించెను అ॥కార్య 23:6–10
4. **కుటుంబ కట్టు :** ఆదాము చేసినట్లు నా దోషములను దాచిపెట్టుకుని మహా సమూహమునకు భయపడియు కుటుంబముల తిరస్కారమునకు జడిసియు నేను మౌనముగా వుండి ద్వారము దాటి బయలు వెళ్ళక రొమ్ములో నా పాపము కప్పుకొనిన ఎడల పరమున నున్న ఎలోహీం దృష్టికి నేను వేషధారి నవుదును యోబు 31:33,34.
5. **మతకట్టు :** ఏడు దినములు కావచ్చినప్పుడు ఆసియ నుండి వచ్చిన యూదులు యావె ఆలయములో అతని చూచి, సమూహమంతటిని కలవరపరచి అతనిని బలవంతముగా పట్టుకొని – ఇశ్రాయేలీయులారా, సహాయము చేయరండి; ప్రజలకును ధర్మశాస్త్రము

నకును ఈ స్థలమునకును విరోధముగా అందరికిని అంతటను బోధించుచున్నవాడు వీడే. మరియ వీడు గ్రీసుదేశస్థులను యావె ఆలయములోనికి తీసుకొనివచ్చి యీ పరిశుద్ధ స్థలమును అపవిత్రపరచియున్నాడని కేకలు వేసిరి. అ॥కార్య 21:27-36.

6. **అబద్ధ బోధలకుల కట్టు :** అయితే వారొకే పట్టుగా పెద్ద కేకలు వేసి, వీనిని మ్రాను వేయుమని అడుగగా... లూకా 23:23

7. **ఊరు కట్టు :** ఆయన యెరూషలేమునకు వెళ్ళుటకు మనసు స్థిరపరచుకొని తనకంటె ముందుగా దూతలను పంపెను. వారు వెళ్ళి ఆయనకు బస సిద్ధము చేయవలెనని సమరయుల యొక గ్రామములో ప్రవేశించిరి. గాని ఆయన యెరూషలేమునకు వెళ్ళనభిముఖుడైనందున వారాయనను చేర్చుకొనలేదు. శిష్యులైన యాకోబును యోహానును అది చూచి- సర్వాధికారీ, ఆకాశము నుండి అగ్ని దిగి వీరిని నాశనము చేయునట్లు మేమాజ్ఞాపించుట నీకిష్టమా అని అడుగగా, ఆయన వారి తట్టు తిరిగి వారిని గద్దించెను. ఇదిగో ఆ పట్టణస్తులందరు యషువను ఎదుర్కొనవచ్చి ఆయనను చూచి తమ ప్రాంతములను విడిచిపొమ్మని ఆయనను వేడుకొనిరి. మత్తయి 8:34

8. **రాజుకట్టు :** రాజగు నెబుకద్నెజరు నొద్ద ఈలాగు మనవి చేసి- రాజు చిరకాలము జీవించును గాక. రాజా, తాము ఒక కట్టడ నియమించితిరి; ఏదనగా బాకాను పిల్లంగ్రోవిని పెద్ద వీణెను విపంచికను సుంఫోనియను సకల విధములగు వాద్యధ్వనులను విను ప్రతివాడు సాగిలపడి ఆ బంగారు ప్రతిమకు నమస్కారము చేయవలెను దానియేలు 3:9,10.

9. **పెద్ద కట్టు :** ఉదయమైనప్పుడు యూదులు కట్టుకట్టి, తాము సౌలును చంపువరకు అన్న పానములు పుచ్చుకొనమని ఒట్టు పెట్టుకొనిరి. ఈ కుట్రలో చేరినవారు నలుబది మంది కంటె ఎక్కువ. వారు ప్రధాన యాజకుల యొద్దకును పెద్దలయొద్దకును వచ్చి- మేము సౌలును చంపువరకు ఏమియు రుచి చూడమని గట్టిగా ఒట్టు పెట్టుకొని....... అ॥కార్య 23:12-21.

10. **మనుష్యుల కట్టు :** అయినను అధికారులలో కూడ అనేకులు ఆయనయందు విశ్వాసముంచిరి. గాని సమాజములో నుండి వెలివేయబడుదుమేమో యని పరిసయ్యులకు భయపడి వారు ఒప్పుకొనలేదు. వారు ఎలోహీంను మెప్పుకంటే మనుష్యుల మెప్పును ఎక్కువగా ఆపేక్షించిరి యోహాను 12:42,43.

11. **చావుకట్టు :** ఆయన అలాగు చెప్పి - లాజరూ, బయటికి రమ్మని బిగ్గరగా చెప్పగా చనిపోయినవాడు, కాళ్ళు చేతులు ప్రేత వస్త్రములతో కట్టబడినవాడై వెలుపలికి వచ్చెను. అతని ముఖమునకు రుమాలు కట్టియుండెను. అంతట యషువ- మీరు అతని కట్లు విప్పిపోనియ్యుడని వారితో చెప్పెను (యోహాను 11:43,44)

**కట్లు కట్టేవాళ్ళు సాతాను + సాతాను సంబంధులు,**
**కట్లు విప్పేవారు యషువ మెస్సీయ, ఆయన శిష్యులు.**

# ఆమేన్ అంటే అమ్మోను దేవతా?

సాతాను ఆత్మ ఎక్కడ ఉంటుందో అక్కడ కలవరం అనేది సహజం. కలవరం అనగా ఏది నిజమో ఏది అబద్దమో తెలుసుకోలేని స్థితి. అయితే విశ్వసించువాడు కలవరపడడు అని లేఖనం చెప్తుంది. (యెషయా 28 : 16)

పరమతండ్రి చెప్పిన మాటకు ఒకటి కలపకూడదు. ఒకటి తీసివేయకూడదు అని బైబిలు ఖండితముగా బోధిస్తుంది. (ద్వితీ 4:2, 12:32, సామెతలు 30:5,6, ప్రకటన 22:18,19) అలాంటప్పుడు విశ్వాసులు బోధకులు చెప్పిని ప్రతీదానిని లేఖనములలో అలా ఉన్నదో లేదో పరిశీలన చేయవలసినవారై యున్నారు (అ॥ కార్య 17:11) ఇది విశ్వాసులు చేయడం లేదు గనుక ఇలా కలవరములో జీవించుచున్నారు.

మేము ఆమేన్ అనే పదము ఉపయోగిస్తాము. ఇది చూసి కొంత మంది పరిశుద్ధ నామములుచ్చరించే సోదరులు కలవరపడుతున్నారు. అమ్మో! దేవతగదా! అని వెఱ్ఱి ఆశ్చర్యము వ్యక్తపరుస్తున్నారు.

ధర్మశాస్త్రోపదేశకులుగా అనుభవం సంపాదించినవారు సహితం, మేమేదో తప్పు చేస్తున్నట్లు వాక్యానికి వ్యతిరేకంగా నడుస్తున్నట్లు మా వెనుక సణుగుకుంటున్నారు గనుక మా తాత్పర్యము మీకు వివరించు చున్నాము. హెబ్రీలో ఆమేన్ అనగా అలాగు జరుగునుగాక! అని అర్థం. ఇది పరమతండ్రియైన యావె చెప్పమనిన మాట చదవండి ద్వితీ 27:14-16, 1 రాజులు 1:36, 1దిన 16:36, నెహెమ్యా 5:13 కీర్తనలు 41:13, 72:19 89:52, 106:48, యిర్మీయా 11:5, 28:6.

ఈ క్రింది పరిశుద్ధనామములు గల బైబిళ్లలో ఆమేన్ అనే పదం "అలాగు జరుగును గాక" అను అర్థమిచ్చురీతిలో వ్రాయబడినట్లు ఋజువు చేయుచున్నవి. గనుక ఉన్నదానిని తీసివేసి, లేనిపోని మాటలు పలుకుతూ తప్పుడు సిద్ధాంతములు సృష్టించుకోవద్దని మనవి చేయు చున్నాము. విశ్వాసులైన మీరు మీ బోధకులను ఏ బైబిళ్లలో ఆమేన్ అని అనకూడదని వ్రాసి ఉన్నదో చూపించమని అడగండి. మేమైతే ఈక్రింది పరిశుద్ధనామములు గల బైబిళ్లను బట్టి ఆమేన్ అనే పదమును అనగా అలాగ జరుగును గాక అని అంటున్నాము. గనుక ఆమేన్ అనే పదము తప్పుకాదు లేక అమ్మోను దేవత అంతకన్నా కాదు. ఎదుటివారిని తప్పు అనే ముందు మీరు నమ్మినది సత్యమై యుండాలి. మీరు నమ్మిన సత్యమును లేఖనములద్వారా ఋజువుపర్చగలిగినవారై ఉండాలి. ఇదిగో మేము నమ్మిన "ఆమేన్" (అలాగు జరుగును గాక) అను మాట ఈ క్రింది బైబిళ్ల ద్వారా ఋజువు అవుతుంది.

| | | |
|---|---|---|
| 1. | హెబ్రీ రూట్స్ వెర్షన్ బైబిల్ | ఆమేన్ అనే పదమును ఉపయోగిస్తున్నది |
| 2. | ది స్క్రిప్చర్స్ బైబిల్ | ఆమేన్ అనే పదమును ఉపయోగిస్తున్నది |
| 3. | ది ఇంటర్‌లైనియర్ హెబ్రీ ఇంగ్లీష్ బైబిల్ | ఆమేన్ అనే పదమును ఉపయోగిస్తున్నది |

4. ది జెరుషలేం బైబిల్ ఆమేన్ అనే పదమును ఉపయోగిస్తున్నది
5. ది వర్డ్ ఆఫ్ యావె బైబిల్ ఆమేన్ అనే పదమును ఉపయోగిస్తున్నది
6. ది సెక్రిడ్ స్క్రిప్చర్స్ బైబిల్ ఆమేన్ అనే పదమును ఉపయోగిస్తున్నది
7. రెస్టోరేషన్ స్క్రిప్చర్స్ బైబిల్ ఆమేన్ అనే పదమును ఉపయోగిస్తున్నది
8. కంప్లీట్ జ్యూయిష్ బైబిల్ ఆమేన్ అనే పదమును ఉపయోగిస్తున్నది
9. ది ఫైవ్ బుక్స్ ఆఫ్ మోజెస్ బైబిల్ ఆమేన్ అనే పదమును ఉపయోగిస్తున్నది
10. సెప్టుజెంట్ బైబిల్ ఆమేన్ అనే పదమును ఉపయోగిస్తున్నది
11. ది బుక్ ఆఫ్ యావె ఆమేన్ అనే పదమును ఉపయోగిస్తున్నది
12. ఆర్ ఓ ఎస్ ఎన్ బైబిల్ ఆమేన్ అనే పదమును ఉపయోగిస్తున్నది

సో బి ఇట్ అనే ఇంగ్లీష్ పదం హెబ్రీలో ఆమెన్ అని పిలువబడినది.

# అబద్ధ బోధకుల సున్నతి

**– కొందరు యూదయ నుండి వచ్చి – మీరు మోషే నియమించిన ఆచారము చొప్పున సున్నతి పొందితేనే గాని రక్షణ పొందలేరని సహోదరులకు బోధించిరి. సౌలునకును బర్నబాకును వారితో విశేష వివాదమును తర్కమును కలిగినపుడు, ఈ అంశము విషయమై సౌలును బర్నబాయు తమలో మరికొందరును యెరూషలేమునకు అపోస్తలుల యొద్దకును పెద్దలయొద్దకును వెళ్ళవలెనని సహోదరులు నిశ్చయించిరి.** అ॥కార్య 15:1,2

**– అయితే కేఫా అంతియొకయకు వచ్చినప్పుడు అతడు అపరాధిగా తీర్చబడెను గనుక నేను ముఖాముఖిగా అతనిని ఎదిరించితిని; ఏలయనగా యాకోబు నొద్ద నుండి కొందరు రాకమునుపు అతడు అన్యజనులతో భోజనము చేయుచుండెను గాని వారు రాగానే సున్నతి పొందిన వారికి భయపడి వెనుక తీసి వేరైపోయెను. తక్కిన యూదులును అతనితో కలిసి మాయవేషము వేసికొనిరి. గనుక బర్నబా కూడా వారి వేషధారణ చేత మోసపోయెను.**
గలతీ 2:11–13

మొదటి శతాబ్దపు అనేకమైన అబద్ధపు బోధలలో సున్నతి అనునది యూదుల ద్వారా వచ్చిన అబద్ధ బోధ. దీనిని యషువ మెస్సీయ శిష్యులైన కేఫా, బర్నబా, సౌలు, యాకోబు మొదలగు వారు నిశితంగా ఖండించారు. చదవండి అ॥కార్య 15వ అధ్యాయం. యషువను మెస్సీయగా నమ్మని యూదులు అసూయపరులు, నీతిహీనులు, కాలము ఎరుగని కఠినాత్ములు, యావె సంకల్పమును నిరాకరించువారు (లూకా 7:30). వీళ్ళు ఏదో పెద్ద భక్తిపరుల్లా ఎంతసేపూ అన్యులను నీచంగా చూడటం, అన్యులను నీచంగా మాట్లాడటమే గాని అన్యులు ఎలా పరమతండ్రి యైన యావె బోధకు విధేయులై (లూకా 7:29) జీవించుచున్నారో ఎరుగని అంధత్వంలో ఉన్నారు. యూదులకన్నా అన్యులే చాలా నయ్యం అన్నట్లు లేఖనాలలో కూడా మనం చదువవచ్చు. లూకా 7:9, 7:36–50. ఈ తప్పుడు యూదులను గూర్చి సౌలుగారు ఏమంటున్నారో చూడండి : **వారు యూదుల వలన అనుభవించినట్టి శ్రమలే మీరును మీ సొంతదేశస్థుల వలన అనుభవించితిరి. ఆ యూదులు తమ పాపములను ఎల్లప్పుడు సంపూర్తి చేయుటకై సర్వాధికారియైన యషువను ప్రవక్తలను చంపి మమ్మును హింసించి, అన్యజనులు రక్షణ పొందుటకై వారితో మేము మాటలాడకూడ మమ్మును ఆటంకపరుచుచు, ఎలోహీంకి ఇష్టులు కానివారును మనుష్యులందరికి విరోధులునై యున్నారు. ఎలోహీం ఉగ్రత తుదమట్టుకు వారిమీదికి వచ్చెను.** 1థెస్స 2:16

అన్యజనులు రక్షించబడి మెస్సీయ వైపు తిరగటం చూసిన యూదులు : వాళ్ళని చూసి ఓర్వలేక ఒక భారమైన కాడి (సున్నతి) వాళ్ళ నెత్తిమీద పెట్టాలనే నెపంతో, అన్యులందరూ సున్నతి పొందితేనే గాని రక్షణ లేదని బోధించటం మొదలెట్టారు. (అ॥కార్య 15:1,2).

అప్పుడు మెస్సీయ శిష్యులైన సౌలు–బర్నబాలు వాళ్ళతో వివాదపడి యెరూషలేములోని సమాజ పెద్దల దగ్గరకు వెళ్ళారు. అక్కడ కేఫా (పేతురు), సౌలు, బర్నబా మరియు యాకోబు అనువారు ఆ అంశము విషయమై చర్చించి ఒక తీర్మానానికి వచ్చారు. క్రొత్త నిబంధన పుస్తకములు ఇంకా వ్రాయబడక మునుపే **“సున్నతిని గూర్చి అన్యులకు ఒక లేఖ”** వ్రాసి అన్యజన సమాజములకు పంపించారు. అ॥కార్య 15:5–35

1. యషువ మెస్సీయ ఆరోహణం అనంతరం ఆయన ఆజ్ఞకు లోబడి (మత్తయి 28:1–20 + అ॥కార్య 1:8) ఫిలిప్పు సమరయ ప్రదేశానికి వెళ్ళి సువార్త ప్రకటించగా, అనేకులైన అన్యజనులు యషువను అంగీకరించారు. అ॥కార్య 8:4–16. అనేకులైన అన్య జనులు యషువను అంగీకరించారు.
2. కేఫా (పేతురు) పరిచర్య ద్వారా కూడా అనేకమంది అన్యజనులు యషువను వెంబడించారు. అ॥కార్య 8:14–25, 9:32, 10:48, 11:1–18
3. సౌలు పరిచర్య ద్వారా అనేకమంది అన్యజనులు యషువను వెంబడించారు అ॥కార్య 13:42+44 ఇలా అన్యజనులు అనేకమంది మారిపోతూ ఉంటే యూదులు సంతోషించ డానికి బదులు, సున్నతి పొందితేనే గాని రక్షణ పొందలేనట్లేనని (అ॥కార్య 15:1,2) విశేష వివాదములు, తర్కములు పెట్టుకున్నారు. దాని పరిష్కారమే

   1. పేతురు బోధ........................ అ॥కార్య 15:6–11
   2. సౌలు–బర్నబాల బోధ .............. అ॥కార్య 15:12
   3. యాకోబు బోధ...................... అ॥కార్య 15:13–19

   ఆమోసు 9:11,12ని అనుసరించి యాకోబు బోధించగా ఆఖరిగా వారు తీర్మానించిన విషయం ఏమిటంటే

   1. విగ్రహ సంబంధమైన అపవిత్రత
   2. జారత్వం
   3. గొంతు నులిమి చంపిన దానిని
   4. రక్తము విషయము అనునవి మాత్రమే

అ॥కార్య 15:19–20+23–25 అనువాటికి అన్యజనులు దూరంగా ఉంటే చాలు అని బోధించారు. అయితే మరి నేడు “ఈ సున్నతి” బోధ ఏమిటి? ఎందుకు సున్నతి పొందు తున్నారు? ఎందుకు సున్నతి పొందమంటున్నారు?

– నేను దుబాయ్ దేశంలో ఉన్నప్పుడు చూసాను. చాలామంది దుబాయ్ వచ్చి బ్రతకలేని పరిస్థితిలో ముస్లిమ్స్‌గా మారి ముస్లిమ్స్ దగ్గర డబ్బు సంపాదించేవారు. వారు సున్నతి

పొందేవారు, ముస్లిమ్ మతములో కలిసేవారు. వీరు బ్రతుకు దెరువు కొరకు మతం మార్చుకొని సున్నతి పొందేవారు. భక్తి కోసం కాదు.

– ఇశ్రాయేలు మీద, యూదుల మీద ఆసక్తి గలవారు సున్నతి పొందుతారు. ఇశ్రాయేలు రబ్బీలతో సంబంధాలు పెట్టుకునేవారు కూడా సున్నతి పొందుతారు. ఎందుకంటే సున్నతి పొందకపోతే యూదులు వారి సమాజ మందిరములలోనికి వీరిని రానివ్వరు. యషువ మెస్సీయ కోసం అయితే సున్నతి పొందనవసరం లేదు. యూదులకోసం, యూదుల షెకెల్స్ కోసం, జబ్బులు రాకుండా ఉండడం కోసం మొదలగు స్వార్థప్రయోజనాల కొరకు సున్నతి అవసరం.

– తీతు సున్నతి పొందినవాడు కాదు (గలతీ 2:3) యూదుల బాధ పడలేక తిమోతికి సౌలుగారు సున్నతి చెయ్యించారు (అ॥కార్య 16:1–3). క్రొత్త నిబంధన ప్రకారం గాని యషువ మెస్సీయ శిష్యుల తీర్మానము + పరిశుద్ధాత్మ ప్రకారము అన్యజనులకు సున్నతి అవసరం లేదు. (అ॥కార్య 15:28–29)

– నేడు చాలామంది : బ్రదర్ నేను సున్నతి చేయించుకున్నాను. అంటూ ఏదో ఘనకార్యం చేసినట్లు శారీరకంగా ఉప్పొంగుతున్నారు. ఎదుటివారిని సున్నతి పొందమని అడుగుతున్నారు. పైగా సున్నతి పొందని వారిని ఏదో పాపులుగా జమకట్టి మాట్లాడుచున్నారు. ఇది కేవలం శారీరక ఉప్పొంగు మాత్రమే (గలతీ 6:12–13) గాని ఆత్మీయమైన కార్యం కాదు. ఆత్మాను సారంగా నడిచేవారు ఇలాంటి శారీర కార్యములకు విలువనివ్వరు.

గనుక ఇలాంటి వారిని చూసి కంగారు పడవలసిన అవసరం లేదు. నాకు తెలిసినంత వరకు నేటి కలియుగ సున్నతి సంబంధులందరూ... మేము యూదులతో సమానము అన్నట్లు, పస్కా తీసుకోవాలంటే సున్నతి తప్పనిసరిగా పొందాలనీ, విశ్వాసులకు తండ్రియైన అబ్రహాము పొందాడనీ, యషువ మెస్సీయ, సౌలు మొదలగు వారంతా పొందారు గనుక మనమూ పొందాలి అని సాకులు చెపుతూ ఉంటారు. కాని వాస్తవానికి ఈ కారణాలు కావు గాని, యూదులతో సంబంధాలు పెట్టుకోవడానికి మాత్రమే వీరు సున్నతి పొందుతారు. ఇట్టి అబద్ధికులు కొంతకాలం పోయాక క్రొత్త నిబంధనని నమ్మని స్థితికి వస్తారు. ఇప్పటికే కొంతమంది యషువ మెస్సీయ నామము ఉచ్ఛరించువారు క్రొత్త నిబంధనను నమ్ముట లేదు. యషువ మెస్సీయ కాదు అంటూ రహస్యబోధలను చేస్తున్నారు. కపట సహోదరులుగా యషువ మెస్సీయ సమాజాలలో తిరుగుతున్నారు. యషువను మెస్సీయగా నమ్మని యూదులకున్న దుష్టగుణాలన్నీ ఈ సున్నతి పొందినవారు ప్రదర్శిస్తూ ఉంటారు. పైకి ఏదో కలిసి మెలిసి ఉన్నట్లు నటిస్తారు. కాని వీళ్ళ అంతరంగం మాత్రం పచ్చి మోసం.

యషువ, మెస్సీయ శిష్యులు వీళ్ళకులా లేరు. సౌలు సున్నతి పొందని వారి కొరకు

పంపించబడినవాడు (గలతీ 2:7) అందుకే సున్నతి పొందని తీతు విషయంలో (గలతీ 2:3), సౌలు ఎంత గొప్పగా కొరింథీయులకు వ్రాసాడో మీరే చదవండి. 2కొరింథీ 8:23,24. సున్నతి పొందని తీతును పరమతండ్రి అంగీకరిస్తుండగా (2కొరింథీ 8:16,17,6). వీళ్ళకేంటి అంత బాధ? ఒకసారి తీతు కనపడనందుకు సౌలు పడిన బాధ ఎలా ఉందో చూడండి. (2కొరింథీ 2:12-15, 7:5-7). పరిశుద్ధాత్మ సున్నతి పొందిన యూదుల మీదికి, సున్నతి పొందని అన్యులమీదకి సమానవరముగా అనుగ్రహింపబడినది. పరిశుద్ధాత్మకు, పరమతండ్రికి లేని ఈ సున్నతి బేధము వీళ్ళకు ఎక్కడ నుండి వచ్చినది? గనుక ఈ సున్నతి సంబంధుల విషయమై జాగ్రత్త వహించివలసిన బాధ్యత యషువను మెస్సీయగా నమ్మిన ప్రతి వ్యక్తిపైన ఉన్నది.

- చాలామంది సున్నతి బాప్తీస్మమునకు సాదృశ్యం అంటారు. అది 100% తప్పు. వాక్య విరుద్ధం.

1. యషువ మెస్సీయ 8వ దినమున సున్నతి పొంది (లూకా 2:21) రమారమి 30 సంవత్సరాల వయస్సు గలవాడై బాప్తీస్మం పొందాడు (లూకా 3:23).

2. సౌలు 8వ దినమున సున్నతి పొంది (ఫిలిప్పీ 3:5) దమస్కు రోడ్డులో దర్శనం పొంది అననీయ ద్వారా బాప్తీస్మం పొందాడు (అ॥కార్య 9:18). గనుక సున్నతికీ - బాప్తీస్మానికి ఏమీ సంబంధం లేదు.

పాత నిబంధన ప్రకారం అన్యులు సున్నతి పొందకపోతే తప్పు. క్రొత్త నిబంధన ప్రకారం అన్యులు సున్నతి పొందితే తప్పు. అట్టివారు తప్పుడు బోధలో ఉన్నట్లు లెక్క. ఉదాహరణ. మెస్సీయ రాకమునుపు బలులు అర్పించారు. మెస్సీయ వచ్చాక బలి-నైవేద్యములు నిలిపి వేయబడినవి. అయినా నేను బలి-నైవేద్యములు ఇస్తాను అంటే అది తప్పు అవుతుందా లేక ఒప్పు అవుతుందా? బలి ఇచ్చినా ఇవ్వకపోయినా ఒకటే గనుక బలి ఇస్తాను అంటే ఒప్పు అవుతుందా? మీరే ఆలోచించుకోండి. యషువ మెస్సీయ నామం వారు సున్నతి పొందడానికి గల కారణములు చాలా ఉన్నాయి. కాని అది వాక్య ప్రకారం అంటే మాత్రం 100% తప్పు. వాక్య ప్రకారం సున్నతి అవసరం లేదు. వీళ్ళు యూదులతో **(యషువను మెస్సీయగా అంగీ కరించని చెడు యూదులు, వీరు తోరాను మాత్రమే నమ్ముతారు. క్రొత్త నిబంధనను నమ్మరు)** సహవాసం కోరి, వారి సమాజ మందిరాలలో సభ్యత్వం కోసం మాత్రమే సున్నతి పొందు తున్నారు.

- వీళ్ళు ఇశ్రాయేలులతో సంబంధం కోసం సున్నతి పొందుతున్నారు.
- కొంతమంది అజ్ఞానులు, వాక్యానుభవము లేక పొందుతున్నారు.
- కొంతమంది అమెరికా డాలర్ల కోసం పొందుతున్నారు.

– కొంతమంది శారీరక రుగ్మతలకు బలై పొందుతున్నారు.

భక్తికోసం మాత్రం కాదు, వాక్యం కోసం అంతకన్నా కాదు. యషువ మెస్సీయను సమీపించ డానికి సున్నతి అడ్డుబండ కాదు. కాని యూదుల సునగోగులలోనికి వెళ్ళాలనుకుంటే మాత్రం తప్పక మీరు శారీరక సున్నతి, నెత్తిమీద కిప్పా అవసరం. మీకు యూదులు ముఖ్యమా? లేక యషువ మెస్సీయ ముఖ్యమా? ఆలోచించుకొని సున్నతి సంబంధుల విషయమై జాగ్రత్తగా ఉండండి. చదవండి ఈ వాక్యం : తీతు 1:10–16.

## సున్నతి అనునది

1. అసూయపరులైన యూదుల బోధ ...................... అ॥కార్య 15:1,2
2. వివాదములను బేధములను కలుగజేయునది ............. అ॥కార్య 11:2
3. భిన్నమైన సువార్త ............................................. గలతీ 1:6
4. మెస్సీయ శిష్యులు ఒప్పుకొననిది ............................ గలతీ 2:5
5. మెస్సీయ సువార్తను చెరుపునది .............................. గలతీ 4:7
6. విశ్వాసులను కలవరపరచు బోధ .............................. గలతీ 4:7
7. అది శాపగ్రస్తమైనది ............................................ గలతీ 4:8
8. కపట సహోదరుల బోధ .......................................... గలతీ 2:4
9. మాయావేషము కలిగినది ...................................... గలతీ 2:13
10. సువార్త సత్యక్రమము కానిది ................................ గలతీ 2:14
11. నీతిమంతులుగా తీర్చనిది ..................................... గలతీ 2:16
12. మెస్సీయ మరణమునకు విలువనివ్వనిది ..................... గలతీ 2:21
13. విశ్వాసులను భ్రమపరచునది .................................. గలతీ 3:1
14. వివేకము కోల్పోవునట్లు చేయునది ............................ గలతీ 3:1
15. శరీరానుసారమైనది ............................................ గలతీ 3:3
16. విశ్వాసమును భ్రష్టపరచునది .................................. గలతీ 3:5
17. బాలశిక్షకునిగా ఉన్నది ...................................... గలతీ 3:23
18. దాస్యపు ఆత్మ కలిగినది ...................................... గలతీ 4:30
19. దాస్యమను కాడి ................................................ గలతీ 5:1
20. మెస్సీయ వలన ప్రయోజనము లేనిది ......................... గలతీ 5:2

21. మెస్సీయ కృపనుండి వేరుచేయునది ............................ గలతీ 5:3
22. ఏమీ ప్రయోజనము లేనిది........................................ గలతీ 5:6
23. సత్యమునకు అడ్డమైనది........................................ గలతీ 5:7
24. సాతాను ప్రేరేపణ కలది ........................................ గలతీ 5:8
25. పులిపిండి కలది ................................................ గలతీ 5:9
26. కలవరపరచునది ................................................ గలతీ 5:10
27. శిక్షింపబడునది ................................................ గలతీ 5:10
28. మెస్సీయ శిష్యులను హింసించునది........................... గలతీ 5:11
30. నాశనమునకే గాని ఉపయోగము లేనిది ...................... గలతీ 5:15
31. మెస్సీయ మ్రాను విషయమై హింస పొందనిది ............... గలతీ 6:12
32. శారీరక ఉప్పొంగు మాత్రమే .................................. గలతీ 6:13
33. అక్షరార్థమైనది .................................................. రోమా 2:29
34. శారీరక ఆస్పదము మాత్రమే .................................. ఫిలిప్పీ 4:5
35. బేధము కలుగజేయునది ........................................ కొలస్సీ 3:11
36. ప్రయోజనము లేనిది .......................................... 1కొరింథీ 7:19

అనేకులు విశేషముగా సున్నతి సంబంధులును, అవిధేయులును వదరుబోతులును మోస పుచ్చువారునై యున్నారు. వారి నోళ్ళు మూయింపవలెను. అట్టివారు ఉపదేశింపకూడని వాటిని దుర్లాభము కొరకు ఉపదేశించుచు, కుటుంబములకు కుటుంబములనే పాడు చేయు చున్నారు. వారిలో ఒకడు, అనగా వారి సొంత ప్రవక్తలలో ఒకడు ఇట్లనెను – క్రేతీయులు ఎల్లప్పుడు అబద్ధికులును, దుష్టమృగములును, సోమరులగు తిండిపోతులై యున్నారు. ఈ సాక్ష్యము నిజమే. ఈ హేతువు చేత విశ్వాస విషయమున స్వస్థులగు నిమిత్తము వారిని కఠినముగా గద్దింపుము. పవిత్రులకు అన్నియు పవిత్రములే గాని అపవిత్రులకును అవిశ్వాసు లకును ఏదియు పవిత్రమైనది కాదు. వారి మనస్సాక్షియు అపవిత్రపరచబడి యున్నవి. ఎలోహీంను ఎరుగుదుమని వారు చెప్పుకొందురు గాని, అసహ్యులును అవిధేయులును ప్రతి సత్కార్యము విషయము భ్రష్టులునై యుండి తమ క్రియల వలన ఆయనను ఎరుగమన్నట్టు న్నారు. ........................................................ తీతు 1:10–16

# ఇశ్రాయేలు దేశంలో (మొదటి శతాబ్దంలో) క్రైస్తవులెక్కడ?

రెండు వేల సం॥ల క్రిందట ఇశ్రాయేలీయులు + యూదులు + ఇశ్రాయేలు దేశంలోని అన్యజనులు మెస్సీయ (దానియేలు 9:25, యోహాను 4:25) వస్తాడని ఎదురుచూస్తున్నారు. అటులనే ఆయన **(యషువ మెస్సీయ)** వచ్చాడు. 33 1/2 సం॥లు జీవించి 3 1/2 సం॥లు ఆయన సేవ చేసి లేఖనములను నెరవేర్చి వెళ్ళిపోయాడు. యెరూషలేం నుండి సువార్త ప్రారంభం అయ్యింది. యెరూషలేంలో ఆయనను యషువ మెస్సీయ అని పిలిచెడివారు. యెరూషలేము నుండి ప్రారంభించబడిన సువార్త (అ॥కార్య 1:8, యెషయా 2:3) యూదయ, సమరయ నుండి భూదిగంతములవరకూ వ్యాపించవలసి ఉంది. **అట్లు మెస్సీయ శిష్యుడైన తోమా మొదటి శతాబ్దంలోనే సువార్తను తీసుకొని ఇండియా వచ్చాడు. ఆయన ప్రకటించిన నామము యషువ మెస్సీయ.** మెస్సీయ మరణానంతరము ఎడి 40-100 వరకూ క్రొత్త నిబంధన పుస్తకములు 27 వ్రాయబడినవి. వాటిని తరువాత గ్రీకులోనికి తర్జుమా చేసారు. 1300 వరకూ ఇంగ్లీషులోకి ఆ 27 పుస్తకములు తర్జుమా కాబడలేదు. ఆఖరికి 1611లో వచ్చిన కింగ్‌జేమ్స్ వెర్షన్ బైబిల్లో కూడా జీసస్ అనే పదము లేదు (ఈసస్ అని ఉంది) అంటే జీసస్ అనే పదము 1700 వరకూ ఎవరికీ తెలియదని ఋజువు అవుతుంది. అదే రీతిగా 1712 నుండి 1953 కి తయారైన తెలుగు బైబిలు బయటకు వచ్చేవరకు యేసుక్రీస్తు అనే పదం ఎవరికీ తెలియదు. కాని నూటికి నూరు శాతం సత్యము ఏమంటే మన రక్షకుని పేరు యషువ మెస్సీయ అనునది మాత్రమే.

అపోస్తలులు బోధించిన నామము యషువ మెస్సీయ. ఆ నామములోనే వారు బాప్తీస్మములు ఇచ్చారు. బోధించారు. ప్రార్థించారు. అద్భుతాలు చేసారు. ఆ నామమునే వారు హెచ్చించారు. ఆ నామము కోసమే వారు శ్రమలు అనుభవించారు. ఆఖరికి చనిపోయారు. అది నిజమైన పునాది.

క్రైస్తవుడు అనే పదం ఇశ్రాయేలు దేశంలో ఎవరికీ తెలియదు. మొదట శతాబ్దంలో క్రైస్తవులు అని ఎవరూ ఇశ్రాయేలు దేశంలో పిలవబడలేదు. వారంతా మెస్సీయను నమ్మిన యూదులు + మెస్సీయను నమ్మిన అన్యజనులు మాత్రమే. పెంతెకోస్తు పండుగనాడు **(అ॥కార్య 2:1) 3000 మంది బాప్తీస్మం పొంది 120 మందితో చేర్చబడినవారంతా ఇశ్రాయేలీయులు, యూదులు మాత్రమే. వారు "క్రైస్తవులు" కారు.**

**అసలీ 'క్రైస్తవమతం' ఎక్కడ నుండి వచ్చింది? క్రైస్తవులు అని ఎవరు ఎవరిని పిలిచారు?** కేథలిక్‌లు ఎవరు? ప్రొటెస్టంటులు ఎవరు? అసలు ఇశ్రాయేలు దేశంలో క్రైస్తవులు ఎక్కడున్నారు? అనునది మీరు పరిశీలన చేసి తెలుసుకోవలసి యున్నది. **నేను 25 సం॥లు నుండి "సత్యమును బోధించే బోధకుడెవడైనా ఉన్నాడా?" అని వెతుకుతున్నాడు. నాకు ఇంత వరకూ టి.వి. బోధకుల్లో గాని, రేడియో బోధకుల్లో గాని, లేక పెద్ద పెద్ద గొప్ప బోధకులు అనబడిన వారిలో గాని సత్యమును అంటే బైబిల్లో ఉన్నట్టుగా, మోమాటం ముఖస్తుతి లేకుండా బోధించే బోధకుడు కనబడలేదు. అలాగని నేను చెప్పింది తప్పు అని ఖండించేవాడు గాని నాకు తారసపడలేదు. ఉంటే చూపించండి.** లేదా బోధలకులమనబడిన వారిని ప్రక్కనపెట్టి వాస్తవములను పక్షపాత ధోరణి లేకుండా పరిశీలించండి. సత్యము మీకే తెలుస్తుంది. మీకు అర్థం కాకపోతే మమ్ములను అడగండి. మేము 24 గం॥లు మీకు సేవ చేయడానికే సిద్ధంగా ఉన్నాము. **క్రైస్తవ బోధకుల ద్వారా మోసపోకండి. మతశాఖలు వదిలి సత్యమును వెంబడించండి.**

# యషువ మెస్సీయ నామములో అబద్ధ బోధకులు

ప్రియ యషువ మెస్సీయ విశ్వాసులారా! షలోం. యషువ మెస్సీయ నామమును ఉచ్ఛరించువారు, బోధించువారు అందరూ యషువ మెస్సీయ వారు కాదు. ఇది నమ్మడాన్కి బాధాకరమే అయినా వాక్య వెలుగులో నగ్న సత్యము. మొదటి శతాబ్దంలో అనగా బిసి 04 నుండి ఎడి 31 వరకూ యషువ మెస్సీయ జీవించిన సంవత్సరములు 33 1/2 సం॥లు ఎడి 31 నుండి ఎడి 100 వరకూ మెస్సీయ శిష్యులు బోధించిన కాలము మరియు క్రొత్త నిబంధన పుస్తకములు వ్రాయబడిన కాలము. మొదటి శతాబ్దమంతా మన రక్షకుని **యషువ మెస్సీయ** అనే పిలిచేవారు. ఆది అపోస్తలులు బోధించిన నామము, బాప్తీస్మములు ఇచ్చిన నామము **యషువ మెస్సీయయే**. రెండవ శతాబ్దము నుండి అబద్ద బోధకులు ఆయన నామమును తర్జుమా రూపంలో ఈసోస్ క్రిస్టోస్ అనీ, 13వ శతాబ్దంలో ఈసుక్రిస్ట్ అనీ, 6వ శతాబ్దంలో ఈసస్ క్రైస్ట్ అనీ, 17వ శతాబ్దంలో జీసస్‌క్రైస్ట్ అనీ, 18వ వతాబ్దంలో యేసుక్రీస్తు అనీ, ఈసామస్సీ అనీ మానవుల పెట్టిన పేర్లతో సాతాను విశాల మార్గమును క్రైస్తవ్యం పేరుతో ప్రవేశపెట్టి విశ్వాసులను అగ్నిగుండానికి పంపిస్తున్నాడు. అయితే సత్యము ఎరిగామని చెప్పుకునే **"యషువ మెస్సీయ"** నామం వారు సహితం సాతాను వలలో ఉన్న సంగతం యషువ మెస్సీయ వార్కి తెలియడం లేదు. అందుకే ఈ పత్రికను వ్రాయవలసి వస్తుంది. మీరు చాలా జాగ్రత్తగా వాక్యమును పరిశీలిస్తేనే గాని ఈ **"బండమీద సర్పములు" (సామెతలు 30:19,20)** కనబడవు. ఇవి అన్నిటికన్నా చాలా ప్రమాదకరములైనవి. మొదటి శతాబ్దంలోనే మన రక్షకుడు యషువ మెస్సీయ మరియు మన మెస్సీయ శిష్యులు ఇట్టి వారి విషయమై బోధించారు. ముందుగా ఈ వాక్యములు చదివి ఈ "బండమీద సర్పములను" తెలుసుకుందాం! మత్తయి 24:5,24; మార్కు 13:6, 21,22, లూకా 21:8, యోహాను 10:1, మత్తయి 7:22, అపో॥కా॥ 15:1, 24, 20:29,30 గలతీ 1:6-9, యాకోబు 3:1, 2పేతురు 2:1, 1యోహాను 4:1 చూపించబడిన వాక్యములలో **"అనేకులు నా పేరిట వచ్చి"** అని ఉంది. అది ఏ పేరు? యషువ మెస్సీయ అను పేరు మాత్రమే.

-- యోసేపునకు యావె దూత స్వప్నమందు ప్రత్యక్షమై చెప్పిన పేరు **యషువ** మత్తయి 1:19-21

-- గాబ్రియేలను దూత మరియకు ప్రత్యక్షమై చెప్పిన పేరు **యషువ** లూకా 1:26-32

-- సౌలును దమస్కు రోడ్డులో పడగొట్టి చెప్పిన పేరు **యషువ** అపో॥కా॥ 9:3-7

గనుక యషువ మెస్సీయ నామముననే అనేకులు వస్తారు. **ఈసోస్ క్రిస్టోస్, ఈసుక్రిస్టి, ఈసస్‌క్రైస్, జీసస్ క్రైస్ట్, యేసుక్రీస్తు, ఈసామస్సీ అను మానవులు పెట్టిన పేర్లలో రక్షణ లేదని (అపొ॥కా॥ 4:12) మనకు బాగుగా తెలుసు**. పైగా అట్టి నామములు ఉపయోగించు వారు పరమతండ్రి సేవకులు కూడా కారని మనకు తెలుసు. గనుక మన వద్దకు వచ్చు అబద్ధ బోధకులు "యషువ మెస్సీయ నామమును" ధరించిన వారేనని వాక్యం ద్వారా గ్రహించు

చున్నాము. గనుక యషువ మెస్సీయను నామమును బోధించువారిలోని అబద్ధ బోధకులున్నా రనునది వాక్యము వివరించుచున్న నగ్న సత్యము. గనుక ఇప్పుడు వారేలాగు ఉంటారో చూద్దాం!

మోషేకు **బయట శత్రువులు** ఐగుప్తీయులు, అమాలేకీయులు, కనానీయులు, హిత్తీయులు మొదలగువారు. కాని **లోపల శత్రువులు** మిరియాం, కోరహు, దాతాను, అబిరాములు మరియు సమాజములోని మూర్ఖులు.

యషువ మెస్సీయకు బయట శత్రువులు శాస్త్రులు, పరిసయ్యులు, ప్రదాన యాజకులు మొదలగు వారు కాని **లోపల శత్రువులు** ఇస్కరియోతుయూదా, వివేకము లేని శిష్యులు.

అపోస్తలుడైన సౌలుకి **బయట శత్రువులు** సున్నతి సంబంధులైన యూదులు కాని **లోపల శత్రువులు** బర్నబా, దేమా, అలెక్సెంద్రను కంచరివాడు, పుగెల్లు, హెర్మాగెనె, హుమానైయును, ఫిలేతు మొదలగు కపట సహోదరులు. **అదే రీతిగా యషువ మెస్సీయ నామం ధరించినవారే యషువ మెస్సీయ నామము వారికి లోపల శత్రువులు**. వీళ్ళ వలన కూడా మనం బాధలు అనుభవించాల్సి ఉంటుంది. కనుక వీరి విషయంలో కూడా చాలా జాగ్రత్తగా ఉండాలి.

| నిజమైన యషువ మెస్సీయ నామము వారు | యషువ మెస్సీయ నామములో అబద్ధ బోధకులు |
|---|---|
| 1. సర్వమూ వదిలి ఆయనను వెంబడించారు. మార్కు 10:28 | 1. ఎవరినీ వదలకుండా ఆయనను వెంబడిస్తున్నాము అనే దొంగలు. |
| 2. యషువే మెస్సీయ అని బోధించారు అపో॥కా. 9:22 | 2. యషువ మెస్సీయ కాడు, యావె కాడు అని బోధిస్తున్నారు |
| 3. యషువ మెస్సీయ నామములో బాప్తీస్మములు ఇచ్చారు. అపో॥కా. 2:38, 8:12, 10:48, 19:3-6, 22:16 | 3. నిజమైన బాప్తీస్మం పొందినవారికి తిరిగి బాప్తీస్మములిచ్చు తప్పుడు బోధకులు. |
| 4. అన్యులకు సున్నతి అవసరం లేదని బోధించారు. అ॥కార్య 15:19-24, అ॥కార్య 21:21, గలతీ 2:37 | 4. సున్నతులు పొందుతారు, చేయిస్తుంటారు. మెస్సీయ శిష్యుల కాలంలో అబద్ధ బోధకులు వీరే. అ॥కార్య 15:1 |
| 5. సమాజములను బలపర్చడాన్కి పత్రికలు వ్రాసి పంపారు. అ॥కార్య 15:19-32 | 5. సమాజములను చెరపడాన్కి బోధకులపై చెడు పత్రికలు వ్రాసి పంపువారు అ॥కార్య 28:21 |
| 6. సమాజముల దూతలు, మెస్సీయ మహిమ, జతపనివారునై యున్నారు. 2 కొరింథీ 8:23 | 6. సమాజాలలో క్రూరమైన తోడేళ్ళు, వంకర మాటలు పలుకు పనికిమాలినవారు. అ॥కార్య 20:29,30 |

| నిజమైన యష్షువ మెస్సీయ నామము వారు | యష్షువ మెస్సీయ నామములో అబద్ధ బోధకులు |
| --- | --- |
| 7. సత్యసువార్తను ప్రకటించువారు గలతీ 1:8,9,11 | 7. భిన్నమైన సువార్తను ప్రకటించువారు. మెస్సీయ సువార్తను చెరుపుచూ కలవర పరచువారు. గలతీ 1:6 |
| 8. సహోదరులు, స్నేహితులు మత్తయి 23:8, యోహాను 15:14,15 | 8. కపట సహోదరులు మోసగాండ్రైన పని వారు గలతీ 2:4,52 కొరింథీ 11:13-15 |
| 9. స్వతంత్రులుగా చేయువారు యోహాను 8:32, గలతీ 5:1,13 | 9. బానిసత్వమునకు, దాసత్వమునకు త్రోయు వారు గలతీ 5:1 |
| 10. విశ్వాసులను బలపరుచువారు అపో॥కార్య 14:22 | 10. విశ్వాసులను కలవరపరచువారు అ॥కార్య 15:24 |
| 11. సత్యసమాజములు స్థాపించువారు మత్తయి 16:8, 1తిమోతి 3:15 | 11. కౌజుపిట్ట సంఘములు, తప్పుడు బలిపీఠ ములు కట్టువారు యిర్మియా 17:11, యెహోషువ 22:19-20, (1రాజులు 12:26-31) |
| 12. సువార్త చెప్పి విశ్వాసులను సంపాదించు వారు అ॥కార్య 2:37-42 | 12. చెడు చెప్పుకుంటూ విశ్వాసులును దోచు కొను వారు. యోహాను 10:1 అ॥కార్య 20,29,30 |
| 13. లోకమునకు బాహాటముగా బోధించు వారు యోహాను 18:20 | 13. రహస్యబోధలు, దొంగబోధలు చేయు వారు. యూదా 1:4 |
| 14. ప్రాణములను పరమతండ్రి కొరకు అర్పించగలవారు మత్తయి 10:34-39, అ॥కార్య 25:11, హెబ్రీ 11:3-49, ప్రకటన 12:11 | 14. ఎదుటి వారి ప్రాణములు తీయువారు. ఎదుటివారి ప్రాణములు కోరువారు. మత్తయి 27:22-26, యోహాను 16:1-2, అ॥కా 7:54-60, 12:1,2, 23:12 |
| 15. సవ్యమైన మాటలు పలుకు నోరు కలిగి యుందురు యోహాను 18:38, గలతీ 4:16 | 15. పనికిమాలిన మాటలు, బండబూతులు పలుకునోరు కలిగియుందురు. ప్రకటన 13:5,6 |
| 16. పరిశుద్ధాత్మ మీద ఆనుకొని సేవచేస్తూ ఉంటారు. అ॥కా 8:29, 16:6-10. | 16. స్వంత ఉద్దేశ్యాలు, వాళ్ళు చెయ్యాలను కున్నట్లుగా చేస్తూ ఉంటారు. యెషయా 30:1-3. |

| నిజమైన యేషువ మెస్సీయ నామము వారు | యేషువ మెస్సీయ నామములో అబద్ధ బోధకులు |
|---|---|
| 17. పరమతండ్రి ఆత్మప్రేరణతో ప్రసంగాలు చేస్తూ ఉంటారు. అ॥కార్య 17:16-34. | 17. కాపీబోధ (యిర్మియా 23:30) చేస్తూ ఉంటారు. అపోస్తలులను అనుకరిస్తూ నటిస్తారు. అ॥కా 19:11-16 |
| 18. శేషజనమును రక్షిస్తారు. అ॥కార్య 13:48 | 18. అందరినీ ప్రోగుచేసుకుంటూ ఉంటారు. అ॥కా 17:13 |
| 19. యవ్వనకాలమందే సేవకు వస్తారు. సంఖ్యా 4:3,23,30, 39,43 ద్వి॥వా 3:27, లూకా 3:23 | 19. సంఘాలలో గొడవలు పెట్టుకొని వచ్చి పాస్టర్లలా అవతారాలు ఎత్తుతూంటారు. |
| 20. కడవరకూ నమ్మకముగా జీవిస్తారు. విశ్వాసమును కాపాడు కుంటారు. యోహాను 19:30, 2.తిమోతి 4:7,8 | 20. మధ్యలో వేరై పోతారు (అకా॥15:39) లోకంలో కలిసిపోతారు(2తిమోతి 4:10) విశ్వాసభ్రష్టులై పోతారు (2 తిమోతి 2:18) |
| 21. కొన్ని కొన్నిసార్లు శోధనలలో తొలగి పోయినా పశ్చాత్తాపపడి తిరిగి మరళా వస్తారు.(యోహాను 21:3-23, మత్తయి 4:18-22) | 21. వీళ్ళు తిరిగిరారు, నూతనపర్చబడరు, విశ్వాసులను సహితము పశ్చాత్తాపపడ నివ్వరు. 2తిమోతి 4:10, హెబ్రీ 6:4-8 |
| 22. వీరు గోధుమగింజలు. యోహాను 12:24,30. | 22. వీరు గోధుమల మధ్య గురుగులు. మత్తయి 13:24-30, 41,48,49 |
| 23. వీరు అపోస్తలులు అనగా పరమతండ్రిచే పంపబడినవారు లూకా 9:16, 10:1-12, మత్తయి 28:18-20, అ॥కార్య 1:8, 13:46 | 23. వీరు దొంగ అపోస్తలులు, మోసగాండ్రైన పనివారు, పిలుపు లేకుండా పరమతండ్రి పంపకుండా వచ్చినవారు. 2.కొరింథీ 11:13-15 |
| 24. తప్పుడు వాళ్ళలా కనిపించే మంచివారు 2.కొరింథీ 6:3-10 | 24. ఎంతో మంచిగా కనిపించే తప్పుడు వాళ్ళు (సాతాను సమాధానకర్తగా కన్పిస్తాడు కాని వాడు ఒక అల్లరికి కర్త) |
| 25. వెలివేయువారిని సమకూర్చువారు. యోహాను 9:34-41, యెషయా 56:8 | 25. సమకూర్చవలసిన వారిని వెలివేయువారు. 3.యోహాను 9,10,11 |
| 26. పోరాటయోధులు. హెబ్రీ 12:4, యూదా 1:3 | 26. శాంతిదూతలులా వేషం వేస్తారు. (యిర్మియా 8:11,12) “సమాధానపు వాక్కు”లు ప్రకటించు అల్లరి జనాంగం. |

| నిజమైన యష్షువ మెస్సీయ నామము వారు | యష్షువ మెస్సీయ నామములో అబద్ధ బోధకులు |
|---|---|
| 27. పరమతండ్రి మందిరమునకు విశ్వాసులను పంపువారు. 1కొరింథీ 14:26-33 | 27. పరమతండ్రి మందిరానికి విశ్వాసులను వెళ్ళనివ్వరు (1రాజులు 12:26-31) సాతాను మందిరాల్లో బంధించువారు. |
| 28. ఏకాత్మ, ఏకహృదయం కలిగి ఉంటారు. దానినే బోధిస్తారు. అ॥కార్య 4:32, 2కొరింథీ 12:18, ఫిలిప్పీ 3:1,2 | 28. భిన్నాభిప్రాయములు కలిగిఉంటారు. వీళ్ళు అడుగుపెట్టారంటే చాలు సమాజములు, విశ్వాసులు ముక్కచెక్కలైపోతారు. భ్రష్టులైపోతారు. |
| 29. కలిసి ఉండాలని కోరుకుంటారు. యోహాను 17వ అధ్యా | 29. విడిపోవాలని తలస్తారు. మనుష్యులను విడగొట్టేస్తారు. |
| 30. గురువుకోసం ప్రాణం పెట్టేవారిగా తయారవుతారు. ప్రాణాలుకూడా అర్పిస్తారు (యష్షువ మెస్సీయ శిష్యులు) | 30. గురువునే డబ్బుకోసం అమ్మివేసుకుంటారు. గురుద్రోహులుగా ముద్రపడిపోతారు (ఇస్కరియోతు యూదా) |
| 31. ఆయన గొఱ్ఱెలుగా ఉండి ఆయన స్వరమునే వింటారు. అన్యులను వెంబడించరు. అన్యుని స్వరము వారు వినరు. (దారిలో ఉన్న విశ్వాసులు అనే గొఱ్ఱెలు) యోహాను 10:2-6 | 31. త్రోవ తప్పిన గొఱ్ఱెలుగా ఉండి, ఇష్టానుసారముగా పోయి ప్రతీ వాడిచేత భక్షించబడి, నాశనమైపోతారు. (దారితప్పిన విశ్వాసులు అనే గొఱ్ఱెలు. యిర్మియా 50:6,7) |
| 32. పండుగల తేదీలు ఖచ్చితంగా పాటిస్తారు. లేవీ 23:4-44 | 32. తప్పుడు తేదీలతో పౌర్ణమిలు చూస్తారు. వీళ్ళగూర్చి చెప్పడానికి ఇంకా ఎన్నో ఉన్నాయి. |

# వివాహము అన్ని విషయములలో ఘనమైనది హెబ్రీ 13:4

- భార్య దొరికిన వానికి మేలు దొరికెను. అట్టివాడు యావె వలన అనుగ్రహము పొందినవాడు .................................................. సామెతలు 18:22
- సుబుద్ధి గల భార్య యావె యొక్క దానము.................. సామెతలు 19:14
- గుణవతి గల భార్య దొరుకుట అరుదు అట్టిది ముత్యము కంటే అమూల్యమైనది ........................... సామెతలు 31:10
- యోగ్యురాలు తన పెనిమిటికి కిరీటము ........................ సామెతలు 12:4
- జ్ఞానవంతురాలు తన ఇల్లు కట్టును ............................. సామెతలు 14:1
- నెనరు గల స్త్రీ ఘనత నొందును............................ సామెతలు 11:16
- యావె యందు భయభక్తులు కలిగిన స్త్రీ కొనియాడబడును..సామెతలు 31:30

# యావె యందు భక్తిగల భార్య ఎలా ఉంటుందో మీకు తెలుసా!

- భర్తకు అన్ని విషయములలో సాటియైన సహాయము................ ఆది 2:18
- కవిత్వాన్ని వ్రాయించగల ప్రేమమూర్తి ................................. ఆది 2:23
- భర్త కంటికి ఇంపైనది ...................................... యెహె 24:16-18
- హత్తుకొనబడేది, ఏకశరీరి ....................................... ఆది 2:24-25
- భర్తను గౌరవించి తన దుఃఖమును నివారించునది...........ఆది 24:65-67
- భర్తతో సరసమాడబడే సంసార స్త్రీ.................................... ఆది 26:8
- చస్తాను అని దెబ్బలాడే చనువు కలది ................................ ఆది 30:1
- బాధలను మరిచిపోయేలా చేయగలిగినది .....................ఆది 41:50-52
- భక్తి మార్గంలో భర్తకు సహకరించేది .............................. లూకా 1:5,6
- భర్త ద్వారా తప్పు జరగకుండా చూచునది ................ 1సమూ 25:23-32
- అవిశ్వాసియైన భర్తను విశ్వాసిగా మార్చగలుగునది ....... 1కొరింథీ 7:13,14
- భర్త ద్వారా ఎక్కువగా ప్రేమించబడునది .......................... ఎస్తేరు 2:17
- యావె జనుల పట్ల శ్రద్ధాభక్తులు కనబరుచునది ............ 2రాజులు 4:8-37

గనుక ఇట్టి భార్యను కలిగియున్న ఓ పురుషుడా! నీవు సామెతలు 5:18,19 వలెను, ప్రసంగి 9:9 వలెను ఆమెతో జీవించి, ఆమెను నిష్టూరపెట్టక (కొలస్సీ 3:19), ఎడబాయక (1 కొరింథీ 7:5), విశ్వాసఘాతకంగా ఉండక (మలాఖీ 2:14-16), ఘనతయందు సన్మానించుచూ (1థెస్స 4:3-5) బలహీనమైన ఘటమని ఎరిగి (1పేతురు 3:7) జ్ఞానముతో కాపురము చేయుచూ నీ జీవితమును సుఖవంతము చేసుకో అదే నీ బ్రతుకునందు నీవు కష్టపడిచేసికొనిన యంతటికి నీకు కలుగు భాగము..

# మన రక్షకుడు ఎవరు? ఆయన పేరేమిటి?

**గాబ్రియేల్ అను యావె దూత కన్య మరియకు ప్రత్యక్షమై చెప్పిన పేరు యషువ**

**లూకా 1:31**

**యావె దూత స్వప్నమందు యోసేపుకు ప్రత్యక్షమై చెప్పిన పేరు యషువ**

**మత్తయి 1:21**

**యావె దూత గొర్రెల కాపరులకు కనిపించి చెప్పిన పేరు యావె మెస్సీయ**

**లూకా 2:11**

**యావె దూత చేత పెట్టబడిన పేరు యషువ**

**లూకా 2:21**

**కన్యమరియ భర్త అయిన యోసేపు పెట్టిన పేరు యషువ**

**మత్తయి 1:25**

**యెనిమిదవ దినమున యాజకుడు పెట్టిన పేరు యషువ**

**లూకా 2:21**

**యషువ స్వయంగా తన నోటితో చెప్పుకున్న తన పేరు యషువ**

**అ॥కార్య 9:5**

**యషువ తన పేరు యషువ అని చెప్పినట్లు సౌలు చెప్పుట**

**అ॥కార్య 22:8, 26:15**

**పరిశుద్ధాత్మ రక్షకుడగు యషువ అని వ్రాయించుట**

**అ॥కార్య 13:23**

**యషువ మెస్సీయ నామములోనే రక్షణ అని కేఫా (పేతురు) చెప్పుట**

**అ॥కార్య 2:38, 4:12**

మొదటి శతాబ్దపు బోధ ఇలాగుంటే, ఇది వదిలేసి తర్జుమా రూపంలో అబద్ధ బోధకులు పెట్టిన తప్పుడు పేర్లు ఈసోన్ క్రిస్టోస్ (గ్రీకు), జీసస్ క్రైస్ట్ (ఇంగ్లీషు), యేసుక్రీస్తు (తెలుగు), ఈసామస్సీ (హిందీ) పేరులకు విలువనిచ్చే మీరా పరమతండ్రి బిడ్డలు? ఇప్పుడైనా మీ కళ్ళు తెరుచుకుని సత్యాన్ని గ్రహించి పరలోక సంబంధులుగా బ్రతకండి. సత్యమైన వాక్యాన్ని చెప్పేవారిని విమర్శించకండి, ఎదిరించి శాపగ్రస్తులు కాకండి.

## వివాహము అన్ని విషయములలో ఘనమైనది హెబ్రీ 13:4

- భార్య దొరికిన వానికి మేలు దొరికెను అట్టివాడు యావె వలన అనుగ్రహము పొందినవాడు............................................................ సామెతలు 18:22
- సుబుద్ధి గల భార్య యావె యొక్క దానము ......................... సామెతలు 19:14
- గుణవతి గల భార్య దొరుకుట అరుదు అట్టిది ముత్యము కంటే అమూల్యమైనది............................. సామెతలు 31:10
- యోగ్యురాలు తన పెనిమిటికి కిరీటము............................... సామెతలు 12:4
- జ్ఞానవంతురాలు తన ఇల్లు కట్టును..................................... సామెతలు 14:1
- నెనరు గల స్త్రీ ఘనత నొందును.......................................... సామెతలు 11:16
- యావె యందు భయభక్తులు కలిగిన స్త్రీ కొనియాడబడును....సామెతలు 31:30

## యావె యందు భక్తిగల భార్య ఎలా ఉంటుందో మీకు తెలుసా!

- భర్తకు అన్ని విషయములలో సాటియైన సహాయము............. ఆది 2:18
- కవిత్వాన్ని వ్రాయించగల ప్రేమమూర్తి.................................. ఆది 2:23
- భర్త కంటికి ఇంపైనది.......................................................... యెహె 24:16-18
- హత్తుకొనబడేది, ఏకశరీరి ................................................ ఆది 2:24-25
- భర్తను గౌరవించి తన దుఃఖమును నివారించునది.............. ఆది 24:65-67
- భర్తతో సరసమాడే సంసార స్త్రీ........................................... ఆది 26:8
- చస్తాను అని దెబ్బలాడే చనువు కలది................................. ఆది 30:1
- బాధలను మరిచిపోయేలా చేయగలిగినది.......................... ఆది 41:50-52
- భక్తి మార్గంలో భర్తకు సహకరించేది.................................. లూకా 1:5,6
- భర్త ద్వారా తప్ప జరగకుండా చూచునది............................ 1సమూ 25:23-32
- అవిశ్వాసియైన భర్తను విశ్వాసిగా మార్చగలుగునది................ 1కొరింథి 7:13,14
- భర్త ద్వారా ఎక్కువగా ప్రేమించబడునది................................ ఎస్తేరు 2:17
- యావె జనుల పట్ల శ్రద్ధాభక్తులు కనబరుచునది..................... 2రాజులు 4:8-37

గనుక ఇట్టి భార్యను కలిగియున్న ఓ పురుషుడా! నీకు సామెతలు 5:18,19 వలెను, ప్రసంగి 9:9 వలెను ఆమెతో జీవించి, ఆమెను నిష్టూరపెట్టక (కొలస్సీ 93:19), ఎడబాయక (1కొరింథీ 7:5), విశ్వాసఘాతకంగా ఉండక (మలాకీ 2:14-16), ఘనతయందు సన్మానించుచూ (1థెస్స 4:3-5) బలహీనమైన ఘటమని ఎరిగి (1పేతురు 3:7) జ్ఞానముతో కాపురము చేయుచూ నీ జీవితమును సుఖవంతము చేసుకో అదే నీ బ్రతుకునందు నీవు కష్టపడిచేసికొనిన యంతటికి నీకు కలుగు భాగము.



| నిజమైన నామము | | మానవ కల్పిత నామము | |
|---|---|---|---|
| 1వ శతాబ్దం | : యషువ మెస్సీయ | 2వ శతాబ్దం | : ఈసోస్ క్రిస్టోస్ (గ్రీకు) |
| 2వ శతాబ్దం | : యషువ మెస్సీయ | 13వ శతాబ్దం | : ఈసు క్రిస్టి (ఇంగ్లీష్) |
| 13వ శతాబ్దం | : యషువ మెస్సీయ | 16వ శతాబ్దం | : ఈసస్ క్రైస్ట్ (ఇంగ్లీష్) |
| 16వ శతాబ్దం | : యషువ మెస్సీయ | 17వ శతాబ్దం | : జీసస్ క్రైస్ట్ (ఇంగ్లీష్) |
| 17వ శతాబ్దం | : యషువ మెస్సీయ | 18వ శతాబ్దం | : యేసుక్రీస్తు (తెలుగు) |
| 18వ శతాబ్దం | : యషువ మెస్సీయ | | : ఈసా మస్సీ (హిందీ) |
| 20వ శతాబ్దం | : యషువ మెస్సీయ | | |

నిర్గమ 3:15, రోమా 9:17
రక్షణ నామము (అ॥కార్య 4:12)

మనుష్యులు కల్పించిన పేర్లలో రక్షణ లేదు

**Bro. Isaac E. Kusuma, India:www.aotle-india.org**





మన వెబ్‌సైట్ : www.aotle-india.org
ఇ-మెయిల్ isaacekusuma@gmail.com
పర్సనల్ ఫోన్ : 98493 85038